Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 109 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 25-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

# భారత్ - పాక్ ఇద్దరిలో బాహుబలి ఎవరు..?



భారతదేశం - పాకిస్తాన్‌పై సైనిక చర్య జరగవచ్చని ఊహాగానాలు ఊపందుకున్నాయి. మీడియా కథనాల ప్రకారం, భారతదేశం ఏదైనా చర్య పూనుకుంటే తాము దానికి సిద్ధంగా ఉంటామని పాకిస్తాన్ తెలిపింది. అటువంటి పరిస్థితిలో, యుద్ధం లేదా దాడి జరిగినప్పుడు ఏ దేశం ఎక్కువ శక్తివంతమైనదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఈ విషయంలో, గ్లోబల్ ఫైర్ పవర్ 2025 నివేదిక ప్రకారం, 145 దేశాల సైనిక శక్తి జాబితాలో భారతదేశం నాల్గవ స్థానంలో ఉండగా, పాకిస్తాన్ 12వ స్థానంలో ఉంది. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మంగళవారం (ఏప్రిల్ 22) జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం - పాకిస్తాన్ మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. ఉగ్రవాద దాడి జరిగిన వెంటనే భారతదేశం అనేక సంచలన నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ముఖ్యమైనది 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో పాటు, భారతదేశంలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న అధికారులు 48 గంటల్లోపు తమ దేశానికి తిరిగి రావాలని సూచనలు జారీ చేసింది. అయితే, వీటన్నిటి మధ్య, భారతదేశం పాకిస్తాన్‌పై సైనిక చర్య జరగవచ్చని ఊహాగానాలు ఊపందుకున్నాయి. మీడియా కథనాల ప్రకారం, భారతదేశం ఏదైనా చర్య పూనుకుంటే తాము దానికి సిద్ధంగా ఉంటామని పాకిస్తాన్ తెలిపింది. అటువంటి పరిస్థితిలో, యుద్ధం లేదా దాడి జరిగినప్పుడు ఏ దేశం ఎక్కువ శక్తివంతమైనదో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

ఈ విషయంలో, గ్లోబల్ ఫైర్ పవర్ 2025 నివేదిక ప్రకారం, 145 దేశాల సైనిక శక్తి జాబితాలో భారతదేశం నాల్గవ స్థానంలో ఉండగా, పాకిస్తాన్ 12వ స్థానంలో ఉంది. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. భారత సైన్యంలో 14.44 లక్షల మంది క్రియాశీల సైనికులు ఉండగా, 11.55 లక్షల మంది రిజర్వ్ దళాలు, 25.27 లక్షల మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. సైన్యం మందుగుండు సామగ్రిలో ఆధునిక, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అద్భుతమైన మిశ్రమం ఉంది. భారతదేశంలో మొత్తం 4,201 ట్యాంకులు ఉన్నాయి. ఇందులో అర్జున్ ట్యాంక్, టి-90 భీష్మ వంటి ప్రమాదకరమైన ట్యాంకులు పాకిస్తాన్‌పై భారతదేశాన్ని అజేయంగా మార్చే శక్తిని కలిగి ఉన్నాయి. అర్జున్ ట్యాంక్‌ను భారతదేశంలో అభివృద్ధి చేశారు. అయితే %ు%-90 భీష్మ రష్యాకు చెందినది. దీనిని తరువాత భారతదేశం అప్‌గ్రేడ్ చేశారు. భారత సైన్యం వద్ద పినాకా రాకెట్ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణులు, బోఫోర్స్, హొవిట్జర్ తుపాకులు ఉన్నాయి. ఈ ఆయుధాలు శత్రువును సులభంగా ఓడించగలవు.

పాకిస్తాన్ సైన్యం గురించి మాట్లాడుకుంటే, దాని దగ్గర 6.54 లక్షల మంది క్రియాశీల సైనికులు, దాదాపు 3,742 ట్యాంకులు, 50,523 సాయుధ వాహనాలు, 752 స్వయం చోదక ఫిరంగి యూనిట్లు ఉన్నాయి. ఇది కాకుండా 692 రాకెట్ లాంచర్లు కూడా ఉన్నాయి. పాకిస్తాన్ దగ్గర 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఇది భారతదేశం సంఖ్యలో సగం.

భారత వైమానిక దళం మొత్తం 2,229 విమానాలను కలిగి ఉంది. వీటిలో 600 యుద్ధ విమానాలు, 831 సహాయక విమానాలు, 899 హెలికాప్టర్లు, 50ం %ఖూాఎ%లు ఉన్నాయి. దీనితో పాటు, భారతదేశం అత్యంత ఆధునిక యుద్ధ విమానాలను కలిగి ఉంది. ఇందులో రాఫెల్ ఫైటర్ జెట్, సుఖోయ్ సు-30ఎంకెఐ, మిరాజ్-2000, మిగ్-29 ఫైటర్ జెట్ ఉన్నాయి. అలాగే, భారత వైమానిక దళం బ్రహ్మోస్, అస్త్ర, రుద్రం, ఆకాశ్ వంటి క్షిపణి వ్యవస్థలను కలిగి ఉంది.

పాకిస్తాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి, వాటిలో 328 ఫైటర్ జెట్‌లు, 64 రవాణా విమానాలు, 565 శిక్షణ విమానాలు, 373 హెలికాప్టర్లు ఉన్నాయి. దీనికి 57 దాడి హెలికాప్టర్లు, 4 వైమానిక ట్యాంకర్లూ ఉన్నాయి. ఇక్కడ కూడా, భారత వైమానిక దళం సంఖ్యలోనే కాకుండా పోరాట సామర్థ్యం, పరిధిలో కూడా చాలా ముందుంది.

భారత నౌకాదళం వేగంగా విస్తరిస్తోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలుపుకుంటోంది. భారతదేశం వద్ద 150 యుద్ధనౌకలు ఉన్నాయి. ఇందులో ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య వంటి విమాన వాహక నౌకలు, ధనుష్, కె-15 వంటి క్షిపణులను ఉపయోగించగల అణు జలాంతర్గాములు కూడా ఉన్నాయి. భారత నావికాదళంలో మొత్తం 1,42,252 మంది క్రియాశీల సైనికులు ఉన్నారు. పాకిస్తాన్ నావికాదళంలో 114 నౌకలు, 8 జలాంతర్గాములు, 9 ఫ్రిగేట్ యుద్ధనౌకలు

మిగతా 2లో

◆ భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు.. యుద్ధం జరిగితే ఎవరు నెగ్గుతారు..?

# ఊహించని రీతిలో ఉగ్రవాదులకు శిక్ష

పహల్‌గామ్ ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా.ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. - ప్రధాని మోడీ

మధుబని(బీహార్): జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్‌లో టెర్రరిస్ట్‌లదాడిలో26 మం ది మరణించిన ఘటనపై ప్రధాని తీ వ్రఆగ్రహాన్ని, ఆవేశాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం ప్రతి టెర్రరిస్ట్ ను వేటాడి మరీ వా రినీ, వారికి మద్దతు ఇచ్చేవారిని వాళ్లు జ న్మలో ఊహించని విధంగా శిక్షించి తీరుతుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారతీయ ఐక్యతా స్ఫూర్తి ఎప్పటికీ విచ్ఛి న్నం కాబోదని స్పష్టం చేశారు. బీహార్‌లో ని మధుబనిలో ఒక ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని ఆరంభంలోనే పహర్గామ్ లో ఉగ్రవాదుల దా డిలోమరణించిన వారికి నివాళు లర్పించి అనంతరం ప్రసంగించారు.



**న్యూఢిల్లీ:** ఉగ్రవాదాన్ని తుదముట్టించే సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గురువారం బీహార్ పర్యటనలో ఉన్న ప్రధాని.. పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఉగ్రదాడిలో అమాయకులు చనిపోయారని.. మృతుల ఆత్మశాంతి కోసం సంతాపం తెలపమన్నారు. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి కాదు. భారత ఆత్మపైనే దాడికి దుస్సాహసం చేశారు. ఉగ్రవాదు లను, వారికి సహకరించిన వారిని వదిలిపెట్టబోం. బీహార్ నేలపై నుంచి ప్రపంచమ ంతటికి చెబుతున్నా.. ఉగ్రదాడికి పాల్పడినవారిని ఎవరిని వదిలిపెట్టం" అని ప్రధాని అన్నారు. జమ్ముకాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా స్పందించారు. ఈ

మిగతా 2లో

◆ ప్రతి టెర్రరిస్టును వేటాడి, వెంటాడి శిక్షిస్తాం ప్రపంచంలో ఏ మూలలో నక్కినా వెంబడిస్తాం వారికి మద్దతిచ్చిన వారినీ మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది 1 40 కోట్ల మంది ప్రజల సంకల్పం ఇదే

◆ పహల్‌గామ్‌లో జరిగింది పర్యాటకులపై దాడి కాదు..

◆ భారతీయ ఆత్మపై జరిగిన దాడి భారతీయ సమాఖ్యతా స్ఫూర్తిని టెర్రరిజం విచ్ఛిన్నం చేయలేదు

◆ బీహార్‌లో జరిగిన సభలో ప్రధాని మోడీ తీవ్ర హెచ్చరిక



# ఉగ్రదాడి మృతులకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి..

**హైదరాబాద్:** పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపిలు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ ఉగ్రదాడిలో 28 పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.కాగా, జపాన్ పర్యటన ముగించుకుని నిన్న సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న సిఎం రేవంత్ కు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

## కాశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకుల కోసం హెల్ప్ లైన్

స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు : మంత్రి జూపల్లి



2

## ఒక్క ఆధారం లేకుండానే మాపై ఆంక్షలా- భారత్ పై పాక్ ఆగ్రహం



2

## హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు



2

# ఊహించని రీతిలో ఉగ్రవాదులకు శిక్ష

మేరకు ఆయన మాట్లాడుతూ.. ఉగ్రదాడిని ఖండించారు. పహల్గామ్ ఘటనతో దేశమంతా దుఃఖంలో మునిగిపోయింది. మృతుల కుటుంబాలకు దేశమంతా అండగా ఉంటుంది. ఉగ్రవాదుల వేట కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ దారుణ దాడిలో కొందరు పిల్లలను కోల్పోయారు. కొందరు భర్తలను.. మరికొందరు తండ్రులను కోల్పోయారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెబుతాం.. కలలో కూడా ఊహించని శిక్షలు విధిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు.కాగా, మంగళవారం పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పుల విధ్వంసం సృష్టించారు. ఈ దాడిలో ఇప్పటివరకు 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురికి బుల్లెట్ గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని ఖండిస్తూ.. భారత్ కు ప్రపంచ దేశాలు మద్దతు తెలిపాయి. పాకిస్తానే ఈ దాడులకు కారణమని.. మరోసారి సర్జికల్ స్ట్రైక్ తో బుద్ధి చెప్పాలని.. ఈ ఘటనపై భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పహల్గామ్ ఉగ్రవాదులకు ఊహించని విధంగా శిక్షలు విధిస్తామని ప్రధాని మోదీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత తొలిసారి బీహార్‌లోని మధుబనిలో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీహార్ లోని రూ.869కోట్ల రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గామ్ మృతుల కోసం 2నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. పహల్గామ్ ఘటన తర్వాత దేశమంతా దు:ఖంలో మునిగిపోయిందన్నారు.

ఈ ఉగ్రదాడిలో ఎంతో మంది మహిళలు.. తమ భర్తలను కోల్పోయారని.. వారందరికీ దేశమంతా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతుల్లో అన్ని ప్రాంతాల ప్రజలు ఉన్నారని చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే సమయం ఆసన్నమైందన్నారు. ఉగ్రవాదుల కోసం వేట సాగిస్తున్నామని.. వారికి సహకరించిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోడీ హెచ్చరించారు.దేశం దుఃఖంలో ఉంది. ఈ దాడి పర్యాటకులపై దాడి కాదు దేశంపై దాడి. ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను, దాని వెనుక ఉన్నవారికి ఊహించిన దానికంటే ఎక్కువ శిక్ష పడుతుంది. ఉగ్రవాదాన్ని మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది. ప్రపంచానికి తెలియజేస్తున్నా ఉగ్రవాదులను వదిలిపెట్టం. న్యాయం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాం. భారత్ కు మద్దతుగా నిలిచిన ప్రపంచ దేశాలకు కృతజ్ఞతలు అని ప్రధాని మోదీ అన్నారు.

ఆ తర్వాత బిహార్ లో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుతూ.. వివాదాల పరిష్కారంలో భూమి పత్రాల డిజిటలైజేషన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. స్వతంత్రం తర్వాత దేశానికి కొత్త పార్లమెంట్ భవనం వచ్చిందని, 30వేల కొత్త పంచాయతీ భవనాలు కూడా నిర్మించినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు నిధులు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత, ఇది గ్రామాల అభివృద్ధికి దారితీసిందన్నారు.అంతకంటే ముందు.. ప్రధాని మోదీకి బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ప్రధాని మోదీ తర్వాత సీఎం నితీష్ మాట్లాడుతూ.. పంచాయతీల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించామని సీఎం నితీష్ కుమార్ అన్నారు. ప్రగతి యాత్ర ద్వారా ఇటీవల బిహార్‌లో జరిగిన పనులను పరిశీలించామని ఆయన అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో బిహార్‌లో అనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రోడ్డు పథకం, వరద నియంత్రణ, ఆరోగ్యం కోసం పెద్ద ప్రకటనలు చేసింది. మఖానా బోర్డును ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీ గురించి వ్యాఖ్యానిస్తూ, అది చాలా గందరగోళంగా మారిందని, మనం ఎప్పటికీ దానితో ముందుకు సాగలేమని సీఎం నితీష్ అన్నారు. అనంతరం బిహార్‌లో రూ.869 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రజలకు ఇళ్ల తాళాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందజేశారు.గ్రామాలను తీర్చిదిద్దితేనే భారతదేశం సమగ్ర రీతిలో అభివృద్ధి చెందుతుందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు.

బీహార్‌లోని మధుబనిలో రూ 13,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా గురువారం ఆయన మాట్లాడారు. ఇదే క్రమంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కూడా కావడంతో ఈ రోజు ప్రత్యేకతను వివరించారు. బీహార్‌లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సారధ్యపు ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

సంపన్న బీహార్ సుసంపన్న భారత్‌కు దారితీస్తుంది. ప్రగతి ఫలాలు పేదలకు నేరుగా చేరేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని,ఈ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయం అన్నారు. పల్లెల ప్రగతితో, ఇక్కడి సాధికారికతతోనే భారతదేశ వికాసం సాధ్యమని , లేకపోతే లక్ష సాధన కష్టమని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ఆయన ప్రస్తావించారు. ఈ బీహార్ నేల నుంచే గాంధీ జీ అప్పట్లో తమ సత్యాగ్రహ మంత్రాన్ని బలోపేతం చేసుకున్నారు. ఈ విధంగా బీహార్‌కు ప్రత్యేకత ఉందన్నారు.గ్రామాలు బలీయంగా ఉంటే దేశం జాతి పటిష్టం అవుతుందనేది గాంధీజి విశ్వసించిన సత్యం అని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముక వంటి వారు. జాతి ఆత్మ విశ్వాసంతో నిటారుగా నిలబడటానికి వ్యవసాయదార్లు, గ్రామీణ పేదల అంకిత భావం ఆయువుపట్టు అవుతుందని తెలిపారు. గ్రామీణ స్వరాజ్యమే పంచాయతీ రాజ్ అంతర్భాగం అని తెలిపారు. సామూహిక జనజీవనానికి పంచాయతీరాజ్ ప్రాతిపదిక అవుతుంది. ఈ పునాది ఉండాల్సిన స్థాయిలో బలీయంగా ఉండాల్సిందే. లేకపోతే యావత్తూ వ్యవస్థ బలహీనపడుతుందని అభిప్రాయపడ్డారు. సామాజిక విప్లవానికి పంచాయతీరాజ్ కీలక భూమిక పోషించిందని చెప్పారు. బీహార్ అన్ని రంగాలలో గణనీయ ప్రగతిని సాధిస్తోంది. ధర్భాంగలో ఎయిమ్స్ స్థాపన జరుగుతుందని, నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. మోడీ పర్యటన దశలోనే గురువార నాలుగు కొత్త రైళ్లకు పచ్చజెండా చూపారు. ఈ విధంగా రాష్ట్రంలో మరిన్ని గ్రామాలకు సరికొత్తగా రైలు మార్గాలు ఏర్పడుతాయి. బీహార్ అసెంబ్లీకి త్వరలోనే ఎన్నికలు జరుగుతాయి.

# భారత్ - పాక్ ఇద్దరిలో బాహుబలి' ఎవరు?

ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో పాకిస్తాన్ తన నావికా శక్తిని పెంచుకున్నప్పటికీ, భారత నావికాదళం పరిధి, నెట్‌వర్కింగ్, అణ్వాయుధ సామర్థ్యంలో చాలా ముందుంది. సైనిక సామర్థ్యం, సాంకేతిక ఆధిపత్యం, వ్యూహాత్మక సంసిద్ధత విషయానికి వస్తే, భారతదేశం పాకిస్తాన్ కంటే చాలా రెట్లు ముందుంది. భారతదేశ సైనిక మౌలిక సదుపాయాలు చాలా పెద్దవి మాత్రమే కాదు, నిరంతరం స్వావలంబన, హైటెక్ అప్‌గ్రేడ్‌ల వైపు కదులుతున్నాయి. భారతదేశ పారామిలిటరీ దళాలు, ఉపగ్రహ నెట్‌వర్క్‌లు, డ్రోన్ టెక్నాలజీ, బహుళ-డొమైన్ యుద్ధ వ్యూహం దీనిని ప్రపంచ సైనిక పటంలో ముందంజలో ఉంచాయి. పాకిస్తాన్ దాని పరిమిత వనరులు, సహాయ-ఆధారిత సైనిక విధానం కారణంగా నెమ్మదిగా వెనుకబడిపోతోంది. భారతదేశం రక్షణ ఉత్పత్తి, సైబర్ యుద్ధం, అంతరిక్ష ఆధారిత సైనిక వ్యవస్థలలో నిరంతరం పెట్టుబడులు పెడుతోంది.

# కాశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకుల కోసం హెల్ప్ లైన్

**హైదరాబాద్ :** కశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పర్యాటకులకు తగిన సహాయం అందిస్తామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ పర్యాటక శాఖ అధికారులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులతో పాటు కేంద్ర ఏజెన్సీలతో సమన్వయం చేస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇటీవల జమ్ము, కశ్మీర్‌లో ప్రయాణించిన పర్యాటకుల వివరాలు వెంటనే అందించాలని తెలంగాణలోని అన్ని టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్లను మంత్రి కోరారు.

పర్యాటకుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు, అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేశామని, కశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకుల సహాయం కోసం నిరంతరం ఫోన్ ద్వారా సేవలు అందించేందుకు ఈ హెల్ప్ లైన్ నెంబర్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పర్యాటకుల బంధువులు, స్నేహితులు కూడా తమ సమాచారం అందించేందుకు, లేదా సహాయం కోసం కింది హెల్ప్‌లైన్ నెంబర్‌లు 9440816071, 9010659333, 040 23450368 కు కాల్ చేయాలని కోరారు.

# ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్: భట్టి విక్రమార్క



**హైదరాబద్:** హైదరాబాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమ్మిట్‌కి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తామని.. ఇందిరా మహిళ శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతామని అన్నారు. ఎకనమిక్ జస్టిస్, సోషల్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, జెండర్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, యూత్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు

- పహల్గాం ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీవ్ర ఖండన - ఈ దాడి పాకిస్తాన్ ప్రేరేపిత కుట్రగా ఆరోపణ, పిరికిపంద చర్యగా అభివర్ణన
- ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు హిందువులను లక్ష్యంగా చేసుకున్నారని వెల్లడి - ఈ కవ్వింపు చర్య నేపథ్యంలో ప్రజలు సంయమనం, ఐక్యత పాటించాలని విజ్ఞప్తి
- అధికారిక తీర్మానం ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించిన సీడబ్ల్యూసీ

పహల్గాంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని పాకిస్తాన్ ప్రేరేపితమైన 'పిరికిపంద చర్య'గా అభివర్ణిస్తూ, దీని వెనుక ఇస్లామాబాద్ హస్తం ఉందని ఆరోపించింది.

సీడబ్ల్యూసీ ఒక అధికారిక తీర్మానాన్ని ఆమోదించింది. పహల్గాంలో జరిగిన హేయమైన ఉగ్రదాడి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు అందులో పేర్కొంది. "పహల్గాంలో జరిగిన ఈ పిరికిపంద ఉగ్రదాడికి పాకిస్తానే సూత్రధారి" అని తన తీర్మానంలో స్పష్టం చేసింది. దేశంలో ఉద్రిక్త పరిస్థితులను సృష్టించేందుకే హిందూ యాత్రికులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారని సీడబ్ల్యూసీ ఆందోళన వ్యక్తం చేసింది. "దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకే హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. ఈ తీవ్రమైన కవ్వింపు చర్య నేపథ్యంలో అందరూ సంయమనం పాటించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం" అని తన ప్రకటనలో కోరింది. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని పార్టీ విజ్ఞప్తి చేసింది.

# కొత్త సీఎస్ ఎవరు?

- 30న శాంతికుమారి ఉద్యోగ విరమణ
- సీనియర్ ఐఏఎస్‌లు వికాస్‌రాజ్, శశాంక్ గోయల్‌కూ చాన్స్!
- అధికార వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ. ఇదే హాట్ టాపిక్



తెలంగాణ ప్రభుత్వ కొత్త చీఫ్ సెక్రటరీ ఎవరనేదానిపై ఐఏఎస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కొత్త సీఎస్ పరిశీలనలో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంతికుమారి ఏప్రిల్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. శాంతికుమారి స్థానంలో కొత్త సీఎస్ ఎవరు వస్తారన్నది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.స్పెషల్ సీఎస్‌లుగా ఉన్నవారిలో కొందరు ఐఏఎస్ ఆఫీసర్లు ఇప్పటి నుంచే చీఫ్ సెక్రెటరీ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. సీనియర్ ఐఏఎస్‌లతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించిన ఉన్నతాధికారులు కూడా ఈ ఉన్నత పదవి కోసం పోటీ పడుతున్నట్లు సమాచారం. ఈ రేసులో జయేశ్ రంజన్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, శశాంక్ గోయల్ ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ శాంతికుమారి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎస్‌గా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆమెను మారుస్తారనే ప్రచారం జరిగింది. అయితే.. రేవంత్ ప్రభుత్వం ఎలాంటి మార్పు లేకుండా.. శాంతి కుమారినే చీఫ్ సెక్రటరీగా కంటిన్యూ చేస్తూ వస్తోంది.

**రామకృష్ణారావు, జయేశ్‌రంజన్ పేర్లు..** కాగా, 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన రామకృష్ణారావు ఈ ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ స్పెషల్ సీఎస్‌గా ఆయన కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండగా, ప్రభుత్వానికి అవసరమైన నిధులను సమకూర్చడంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు పేరుంది. దీంతో రామకృష్ణారావు వైపే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ప్రస్తుతం ఐటీ, ఇండస్ట్రీస్ స్పెషల్ సీఎస్‌గా కొనసాగుతున్నారు. ఈయన పేరు కూడా సీఎస్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది.

# ఒక్క ఆధారం లేకుండానే మాపై ఆంక్షలా- భారత్ పై పాక్ ఆగ్రహం

ఇస్లామాబాద్ -టెర్రరిస్ట్ దాడిలో తమ దేశస్థుల పాలు పంచుకున్నట్లు ఒక్క ఆధారం లేకుండా తమపై దౌత్యపరమైన ఆంక్షలు విధించాడాన్ని తప్పు పట్టింది.. తాము కూడా ఉగ్రవాద బాధితులేమనని గుర్తించడంలో భారత్ విఫలమైందని ఆరోపించింది.. కాగా భారత్ ప్రతీకార చర్యలకు ఉపక్రమించిన తర్వాత పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ గురువారం జాతీయ భద్రతా కమిటీ ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేశారు. సింధూ జలాలను నిలిపివేయడం, వాఘా-అట్టారి సరిహద్దును మూసివేయడం, పాకిస్తానీయులకు వీసాలను రద్దు చేయడం వంటి భారత్ వరుస కఠిన చర్యలను పాకిస్తాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి అయిన ఇషాక్ దార్ తీవ్రంగా విమర్శించారు. భారత్ నిర్ణయాలు తీవ్రమైనవి, అనుచితమైనవిగా పేర్కొన్నారు.

భారత్‌లో జరిగిన ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్‌కు సంబంధం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలను భారత్ సమర్పించలేదన్నారు. ఆధారాలను సేకరించడంలోనూ విఫలమైందని పేర్కొన్నారు. భారత్ ప్రకటనలు తీవ్రత లోపాన్ని ప్రతిబింబిస్తుందని దార్ అన్నారు. అంతేకాకుండా భారత్ సంక్షోభం ఎదుర్కొన్నప్పుడల్లా పాకిస్తాన్‌పై నిందలు వేస్తుందని, ఉగ్రవాదులపై కోపాన్ని పాక్‌పై వెళ్లగక్కడం సముచితం కాదని అన్నారు. కేవలం ఆరోపణలు కాకుండా ఆధారాలు సమర్పించాలని ఇషాక్ దార్ కోరారు. భారత్ చర్యలకు పాకిస్తాన్ తగిన విధంగా ప్రతిస్పందిస్తుందని అన్నారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించడాన్ని పాకిస్తాన్ విద్యుత్ మంత్రి అవాయిస్ లెఘారీ.. నిర్లక్ష్య చర్య, చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించారు.

# సిమ్లా ఒప్పందం అంటే ఏమిటి? పాకిస్తాన్ ఎందుకు రద్దు చేసింది..?

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, పాకిస్తాన్‌పై భారత దేశం ఒకదాని తర్వాత ఒకటి కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం, పాకిస్తాన్ పౌరులకు వీసాలు రద్దు చేయడం, ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో సిబ్బంది సంఖ్యను తగ్గించడం వంటి చర్యలు పాకిస్తాన్ షాబాజ్ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచాయి. భారతదేశ చర్యలకు ప్రతిస్పం దనగా, పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ సమావేశం జరిగింది. దీనిలో భారతదేశం లాగా ప్రతీకార చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అత్యంత షాకింగ్ ప్రకటన ఏమిటంటే పాకిస్తాన్ ఇప్పుడు సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేస్తామని బెదిరించడం ప్రారంభించింది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఈ సిమ్లా ఒప్పందం ఏమిటి?



**సిమ్లా ఒప్పందం ఎప్పుడు జరిగింది?**

1971లో భారతదేశం, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత సిమ్లా ఒప్పందానికి పునాది పడింది. ఈ యుద్ధంలో, భారతదేశం పాకిస్తాన్ తూర్పు భాగాన్ని (ఇప్పుడు బంగ్లాదేశ్) విముక్తి చేసింది. పాకిస్తాన్ సైన్యం భారతదేశానికి లొంగిపోయింది. దాదాపు 90 వేల మంది పాకిస్తాన్ సైనికులను భారతదేశం బంధించింది.

భారతదేశం పశ్చిమ పాకిస్తాన్‌లోని దాదాపు 5 వేల చదరపు మైళ్ల విస్తీర్ణాన్ని కూడా తన ఆధీనంలోకి తీసుకుంది. ఈ యుద్ధం జరిగిన దాదాపు 16 నెలల తర్వాత, జూలై 2, 1972న, అప్పటి భారత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, పాకిస్తాన్ ప్రధానమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో మధ్య హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం జరిగింది.

**సిమ్లా ఒప్పందం ఎందుకు?**

సిమ్లా ఒప్పందం వాస్తవానికి భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య సంబంధాలను సాధారణీకరించడానికి, భవిష్యత్తులో ఏదైనా వివాదాన్ని శాంతి, సంభాషణల ద్వారా పరిష్కరించడానికి ఒక నిబద్ధత. ఈ ఒప్పందంలో భారతదేశం - పాకిస్తాన్ పరస్పర చర్చల ద్వారా వారి అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఇందులో ఏ మూడవ దేశం లేదా సంస్థ జోక్యం చేసుకోవడానికి అనుమతించకూడదని నిర్ణయించారు. సిమ్లా ఒప్పందం ప్రకారం భారతదేశం - పాకిస్తాన్ భద్రతా దళాలు అంతర్జాతీయ సరిహద్దులోని తమతమ వైపులకు ఉపసంహరించుకుంటాయి. ఇరువైపులా ఏకపక్షంగా నియంత్రణ రేఖపై యథాతథ స్థితిని మార్చడానికి ప్రయత్నించాయి. ఇందిరా గాంధీ , జుల్ఫికర్ అలీ భుట్టో మధ్య కుదిరిన ఒప్పందం.

ఈ ఒప్పందంలోని ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, భారతదేశం మరియు పాకిస్తాన్ పరస్పర అంగీకారంతో కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (%ాశీజ%)ని గుర్తిస్తాయి. ఏ పార్టీ కూడా దానిని ఏకపక్షంగా మార్చవు. రెండు దేశాలు ఒకదానికొకటి బలప్రయోగం, యుద్ధం లేదా తప్పుదారి పట్టించే ప్రచారాన్ని ఆశ్రయించకూడదని కూడా నిర్ణయించుకున్నాయి. శాంతిని కాపాడుతాం.

సత్సంబంధాలను మెరుగుపరుస్తామని ఇరు దేశాలకు చెందిన అగ్రనేతలు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, భారతదేశం ఎటువంటి షరతులు లేకుండా 90 వేల మంది పాకిస్తాన్ సైనికులను విడుదల చేసింది. ఆక్రమిత భూభాగాన్ని కూడా విడిచిపెట్టింది. పాకిస్తాన్ కూడా కొంతమంది భారతీయ ఖైదీలను విడుదల చేసింది. కానీ దశాబ్దాల తరువాత, నేడు భారతదేశం ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టింది. సింధు జల ఒప్పందం వంటి చర్యలు తీసుకుంది. పాకిస్తాన్ బదులుగా సిమ్లా ఒప్పందాన్ని ఆయుధంగా ఉపయోగిస్తోంది.

**పాకిస్తాన్ బెదిరిస్తోంది..**

సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేస్తామని పాకిస్తాన్ చేస్తున్న బెదిరింపు కేవలం రాజకీయ ఎత్తుగడ మాత్రమే. కాశ్మీర్ సమస్య ద్వైపాక్షికమని, సిమ్లా ఒప్పందమే దానికి ఆధారం అని భారతదేశం ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తామని బెదిరించడం ద్వారా, పాకిస్తాన్ తన అంతర్జాతీయ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, శాంతియుత పరిష్కారంపై నమ్మకం లేదని కూడా నిరూపిస్తుంది.

# రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.**

**ప్రతి రైతు భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి.**





**సత్యమేవ జయతే, మెదక్** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నూతన భూ భారతి ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
గురువారం, మెదక్ జిల్లాలోని నిజాంపేట మండల కేంద్రంలో రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి ఎంపీఓ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ప్రజలు అడిగిన పలు సమస్యలను జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, పటిష్టమైన చట్టాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఈ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. భూ సమస్యలపై రైతులు మీ-సేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.
ధరణిలో అప్పీల్ చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్టుకు వెళ్లాలని ఈ భూ భారతి చట్టంలో తహసీల్దార్ నుంచి ఆర్డీఓ, ఆర్డీఓ నుంచి కలెక్టర్, కలెక్టర్ నుంచి ల్యాండ్ ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. ఈ నెల 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా భూ భారతి అవగాహన సదస్సులను పూర్తిచేసుకుంటామని, మే 1వ తేదీన జిల్లాలోని ఒక మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించుకుంటామని, జూన్ మొదటి వారంలో ఈ భూ భారతి చట్టం జిల్లా మొత్తం అమల్లోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుంచి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని వెల్లడించారు.
ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ లో ఉపాధి హామీ కూలీల నిరసన

సత్యమేవ జయతే - రామగుండ
రామగుండమ్ : తమ గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్ లో విలీనం చేస్తుండడంతో తాము ఉపాధి హామీ పథకాన్ని కోల్పోతామని నిరసిస్తూ సామాజిక సేవకుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నిమ్మరాజుల రవి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో విలీన ప్రక్రియ నేపథ్యంలో జీవో విడుదల చేసి ఉపాధి హామీ పనులు నిలిపివేయాలని ఆర్డర్ వచ్చింది.
పలువురు పని కోసం వెళ్లిన కూలీలు అక్కడే నిరసనకు దిగి కూలీలు ఆందోళన చేపట్టారు. నమ్మించి మోసం చేశారని, అభివృద్ధి పేరుతో గ్రామాన్ని గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. రామగుండం ఎమ్మెల్యే ఎన్నికల్లో హామీ ఇచ్చి మాట తప్పారని, వారంతా తీవ్ర భావద్వేగానికి లోనయ్యారు. నిమ్మరాజుల రవి మాట్లాడుతూ.. గ్రామాన్ని మున్సిపల్ లో విలీనం చేయడం వల్ల ఉపాధి పోవడంతో పాటు ఇంటి పన్నులు కరెంటు బిల్లులు అధికంగా చెల్లించాల్సి వస్తందుని వాపోయారు.
దీంతో అంతే కాక ఇంటి నిర్మాణ పరిమిషన్ల కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాలంటే దూర భారం, వ్యయ ప్రయాసలకు గురి అవు తామని ఇప్పటికే సింగరేణికి రైతులు దాదాపు 980 ఎకరాలు పంట భూములను అప్పజెప్పడంతో వ్యవసాయ ఉత్పత్తి కోల్పోయామని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం విలీన ప్రక్రియను ఆపి జీవోను వెనక్కి తీసుకోవాలని, తిరిగి గ్రామపంచాయతీగా కొనసాగించాలని వారందరూ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం ఎన్నికలపై వివాదం.. హైకోర్టు మెట్లు ఎక్కిన ప్రత్యర్థులు

సత్యమేవ జయతే - మంథని
మంథని : మంథని ఆర్యవైశ్య సంఘం ఎన్నికల వివాదం చిలికి చిలికి గాలివానైంది. ప్రత్యర్థులు హైకోర్టు మెట్లెక్కారు. మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం జరగలేదని సముద్రాల రమేష్ హైకోర్టులో కేసు వేసినట్లు గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎలాంటి అర్హత లేని రాష్ట్ర మహాసభ అనుబంధ రిజిస్ట్రేషన్ తప్పుడు భైలా తో ఎన్నికలు నిర్వహించడమే కాకుండా నామినేషన్ ప్రక్రియలో కూడా అక్రమాలకు పాల్పడినట్లు పిటిషన్ లో పేర్కొన్నారు.
తొలుత అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తన నామినేషన్ను అంగీకరించిన ఎన్నికల అధికారులు ఓటింగ్ సమయంలో ఒత్తిడికి లొంగి నిబంధనలకు విరుద్ధంగా తనను పోటీ నుంచి తప్పించి తన ప్రత్యర్థి అభ్యర్థిని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా హైకోర్టులో పిటిషన్ ఫైల్ చేయగా పిటిషన్ ను స్వీకరించిన హైకోర్టు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు, ఎన్నికల అధికారులకు, అధ్యక్షుడుగా ప్రకటించిన ఎల్లంకి వంశీధర్ కు పర్సనల్ గా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈ కేసును జూన్ 7వ తేదీకి కోర్టు వాయిదా వేసినట్లు పిటిషన్ దారుడు సముద్రాల రమేష్ తెలిపారు.




# ఉపాధి హామీ కూలీల బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలి

సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : ఉపాధి హామీ కూలీలకు బకాయి ఉన్న కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని, వ్యవసాయ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా ఆత్మీయ భరోసాను అందించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఇట్టంపేట రమేష్ డిమాండ్ చేశారు. మండల ప్రజల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలి డబ్బులు చెల్లించడంలో నెలల తరబడిగా బకాయిలు పెండింగ్ లో పెట్టడం వల్ల వారికి దినదినం గండంగా మారిందని వాపోయారు. ఉపాధి కూలీలకు బకాయిలు ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12వేలు ఇప్పటికీ అందించలేదని, గ్రామాల్లో గ్రామసభలు పెట్టి అర్హుల జాబితాను ప్రకటించినప్పటికీ ఇంకా ఆత్మీయ భరోసా అందించలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్, సహాయ కార్యదర్శి జి. సాయరెడ్డి, కోశాధికారి ఎస్ కిషోర్, జిల్లా నాయకులు ఎర్రన్న, ఎల్ నరేష్, సర్పంచ్, మండల నాయకులు ఎండి ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



## పహల్గాం ఘటన దుర్మార్గపు చర్య

## బీజేపీపార్టీ వట్పల్లి మండల అధ్యక్షుడు కే అశోక్ కుమార్



సత్యమేవ-జయతే: వట్పల్లిజమ్ము కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడి చాలా బాధాకరమని సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల బీజెపి పార్టీ అధ్యక్షుడు కే అశోక్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉగ్రవాదులు జరిపిన నరమేధానికి 27 మంది మృతి చెందడమే కాక పదుల సంఖ్యలో పర్యాటకులు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని సాధారణ పౌరులను పొట్టన పెట్టుకోవడం దుర్మార్గపు చర్య అని దుయ్యబట్టారు. బైసరిన్ వ్యాలిని సందర్శించడానికి పర్యాటకులను టార్గెట్ చేసుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అల్లరిమూకలను మట్టుపెట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జమ్ము కాశ్మీర్ ప్రశాంత వాతావరణం నెలకొన్న తరుణంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడిన సంఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గారు

## సత్యమేవ జయతే బినారాయణఖేడ్



నారాయణఖేడ్ మండలం బాణపూర్ గ్రామానికి చెందిన బిచ్చప్ప పటేల్ గారి కుమారుడు శ్రీకాంత్ గారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్ మాజీ ఎంపీటీసీ ముజామిల్ తాజా మాజీ సర్పంచ్ చెన్ బసప్ప గంశెట్టి శివరాజ్ శరణప్ప సాయిబాబా ఉమేష్ నాగప్ప తదితరులు ఉన్నారు.

### క్యాన్సర్ రోగులు సద్వినియోగం చేసుకోండి

### - డాక్టర్ ప్రకాష్ గారు

### - స్టేట్ డైరెక్టర్ మరియు క్యాన్సర్ హాస్పిటల్ సూపర్డెంట్ కర్నూల్.



సత్యమేవ జయతే - కర్నూలు కర్నూలు : కర్నూలు జిల్లా కేంద్రంలో సర్వజన ప్రభుత్వ హాస్పటల్లో ఒక పేషెంట్ నిమిత్తం కలవడానికి డాక్టర్ రఘు గారితో వెళ్ళినప్పుడు వారు ఈ విధంగా తెలిపారు. క్యాన్సర్ కు సంబంధించిన రోగులు ఎవరైనా ఉంటే ప్రాంతీయ భేదం లేకుండా మా దగ్గరికి నేరుగా వచ్చి ఉచిత వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఇట్టి విషయాన్ని సోషల్ మీడియా ద్వారా పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలిసిన బంధువుల ద్వారా దీనిని విస్తృత ప్రచారం చేసి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రానికి వెన్నుదన్నుగా ఉన్న కర్నూలు జిల్లా కేంద్రంలో సర్వజన ప్రభుత్వ హాస్పిటల్ లో క్యాన్సర్ కు సంబంధించిన ప్రత్యేక విభాగం ఉన్నది. ఇందులో అన్ని వసతులతో సౌకర్యవంతంగా ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. క్యాన్సర్ సేవలు విస్తృతంగా అందించుటకు మేము సిద్ధంగా ఉన్నామని డాక్టర్ ప్రకాష్ గారు తెలిపారు. బయట ఉన్న ప్రైవేట్ హాస్పటల్లో చూయించుకోవడం వల్ల రోగులకు అధికంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. కనుక క్యాన్సర్ రోగులు మా దగ్గర అడ్మిషన్ అయిన వారికి ప్రతి పరీక్ష ఉచితంగాను ఆపరేషన్ కూడా ఉచితంగాను చేయబడును అని డాక్టర్ గారు తెలిపారు. డాక్టర్ ను కలిసినవారిలో దండోరా ఆంజనేయులు గారు పాల్గొన్నారు.

### ఉగ్ర దాడికి నిరసనగా కోరుట్లలో ప్రశాంతంగా బంద్



సత్యమేవ జయతే - కోరుట్ల
కోరుట్ల : జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం సమీపంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కోరుట్ల బంద్ ప్రశాంతంగా కొసాగింది. ఈ బందులో వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని తమ దుకాణాలను మూసివేసి సంఘీభావం ప్రకటించారు. అమాయకులైన పర్యాటకులను ముష్కరులు లక్ష్యంగా చేసుకొని కాల్పులకు తెగబడడం హేయనీయమైన చర్యని నాయకులు పేర్కొన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# లింగాపూర్ లో ఉపాధి హామీ కూలీల నిరసన



సత్యమేవ జయతే - రామగుండమ్
రామగుండమ్ : తమ గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్ లో విలీనం చేస్తుండడంతో తాము ఉపాధి హామీ పథకాన్ని కోల్పోతామని నిరసిస్తూ సామాజిక సేవకుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నిమ్మరాజుల రవి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో విలీన ప్రక్రియ నేపథ్యంలో జీవో విడుదల చేసి ఉపాధి హామీ పనులు నిలిపివేయాలని ఆర్డర్ వచ్చింది.

పలువురు పని కోసం వెళ్లిన కూలీలు అక్కడే నిరసనకు దిగి కూలీలు ఆందోళన చేపట్టారు. నమ్మించి మోసం చేశారని, అభివృద్ధి పేరుతో గ్రామాన్ని గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. రామగుండం ఎమ్మెల్యే ఎన్నికల్లో హామీ ఇచ్చి మాట తప్పారని, వారంతా తీవ్ర భావద్వేగానికి లోనయ్యారు. నిమ్మరాజుల రవి మాట్లాడుతూ.. గ్రామాన్ని మున్సిపల్ లో విలీనం చేయడం వల్ల ఉపాధి పోవడంతో పాటు ఇంటి పన్నులు కరెంటు బిల్లులు అధికంగా చెల్లించాల్సి వస్తుందని వాపోయారు.

దీంతో అంతే కాక ఇంటి నిర్మాణ పరిమిషన్ల కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాలంటే దూర భారం, వ్యయ ప్రయాసలకు గురి అవు తామని ఇప్పటికే సింగరేణికి రైతులు దాదాపు 980 ఎకరాలు పంట భూములను అప్పజెప్పడంతో వ్యవసాయ ఉత్పత్తి కోల్పోయామని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం విలీన ప్రక్రియను ఆపి జీవోను వెనక్కి తీసుకోవాలని, తిరిగి గ్రామపంచాయతీగా కొనసాగించాలని వారందరూ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : జమ్మూ కాశ్మీర్ లోని పహాల్ గామ్ లో టూరిస్టులను హతమార్చిన ఉగ్రవాదులను పట్టుకొని ఉరిశిక్ష విధించాలని కోటగిరి గ్రామస్తులు డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగ్ర కలా పాలను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లెల మోహన్ రావు, ఏముల నవీన్. మామిడి శ్రీనివాస్, రాజు, వడ్ల శ్యామ్, సుభాష్, దావులయ్య, జుబేర్, సమీర్, జమిల్ బాబూఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి అవగాహన సదస్సు (భూమి హక్కుల రికార్డు 2025) కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ మరియు నారాయణఖేడ్ ఎమ్మెల్యే









సత్యమేవజయతేబినారాయణఖేడ్నాగల్ గిద్ద మండల కేంద్ర పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మరియు మనూర్ మండల పరిధిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'భూ భారతి చట్టం (భూమి హక్కుల రికార్డు -2025) మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ శ్రీమతి డి.మాధురి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం కలెక్టర్ మాట్లాడుతు పొరపాట్లకు తావు లేకుండా భూభారతి చట్టం ఉంది దీనిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఆ తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూభారతి చట్టం తెచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు . భూభారతి చట్టంలో తీసుకువచ్చిన మార్పులను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి రైతులను చైతన్యం చేయాలని ఆయన కోరారు అధికారులు తప్పు చేస్తే సహించేది లేదన్నారు నాగల్ గిద్ద మండలంలోని అనేక గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ నాయకులు ఎంతోమంది అమాయకమైన ప్రజల నుండి వారిని బెదిరించి వారిపై కేసులు పెట్టి మరి భూములను రైతుల నుండి ప్రజల నుండి కబ్జాలకు పాల్పడ్డారు అలాంటి భూములకు ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి సమస్యలు ఉన్న ఈ భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కారానికి ఎంతో సులువుగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు

అనంతరం నాగల్ గిద్ధ ఎమ్ఈఓ కార్యాలయానికి కలెక్టర్ మరియు ఎమ్మెల్యే వెళ్ళి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గ్రామస్తుల ఆందోళన

సత్యమేవ జయతే - భద్రాద్రి కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం గుర్రంగూడెం గ్రామ పంచాయతీలో అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని, ఇందిరమ్మ ఇల్లు రావాలంటే రూ.50 వేలు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ గురువారం గ్రామస్తులు, మహిళలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొందరు రూ.50 వేలు ఇస్తేనే అర్హుల జాబితాలో తమ పేర్లు ఉంటాయని డిమాండ్ చేసి మరీ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అనర్హులు 18 మందికి ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇచ్చారని, దీనిపై ఉన్నతాధికారి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేవరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## ఎంతటి గోస.. ఏమిటీ ప్రయాస.. మండుటెండలో ఇంటర్వ్యూలు



సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : అయ్యయ్యో.. ఎంతటి గోస.. ఏమిటీ ప్రయాస.. రుణాలు దేవుడెరుగు.. అంతటి ఎండలో ఏమైనా జరిగితే ఎవరిదీ బాధ్యత.. అధికారుల నిర్లక్షానికి కాదా ఈ పరాకాష్ట.. రామగుండం నగర పాలక సంస్థలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రెండో రోజు కూడా మాడు పగిలే మండుటెండలో అపసోపాలు పడాల్సి వచ్చింది. గురువారం ఎస్బీఐ మున్సిపల్ శాఖ, జల్లారం, జ్యోతినగర్ శాఖ బ్యాంకుల పరిధిలోని అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలిచారు. పిల్లా, పాపలతో వచ్చిన మహిళలు మండుటెండలో ఉక్కపోత తో అరిగోస పడాల్సి వచ్చింది.

మున్సిపల్ శాఖ, జ్యోతినగర్ శాఖ పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు మండుటెండలోనే మహిళలు, యువతులు గంటల పాటు నిలబడాల్సి వచ్చింది. గురువారం సైతం అధికారుల పర్యవేక్షణ లేక ఇంటర్వ్యూల ప్రక్రియ ఆలస్యంగా సాగుతూ వచ్చింది. కొంతమంది అభ్యర్థులు ఎండకు అలసి సొలసి టెంట్ల కిందనే కాసేపు సేద తీరుతూ కనిపించారు. కొంతమంది అభ్యర్థులు దళారుల సాయంతో ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఇస్తామని చెప్పిన రుణాలకు దరఖాస్తు చేసుకుంటే బ్యాంకర్లు ఇంటర్వ్యూలు చేయడం వల్ల అంత సులువుగా రుణాలు వస్తాయా? అంటూ అభ్యర్థులు సందేహాలను సందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఎన్నికలపై వివాదం.. హైకోర్టు మెట్లు ఎక్కిన ప్రత్యర్థులు



సత్యమేవ జయతే - మంథని
మంథని : మంథని ఆర్యవైశ్య సంఘం ఎన్నికల వివాదం చిలికి చిలికి గాలివానైంది. ప్రత్యర్థులు హైకోర్టు మెట్లెక్కారు. మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం జరగలేదని సముద్రాల రమేష్ హైకోర్టులో కేసు వేసినట్లు గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎలాంటి అర్హత లేని రాష్ట్ర మహాసభ అనుబంధ రిజిస్ట్రేషన్ తప్పుడు బైలా తో ఎన్నికలు నిర్వహించడమే కాకుండా నామినేషన్ ప్రక్రియలో కూడా అక్రమాలకు పాల్పడినట్లు పిటిషన్ లో పేర్కొన్నారు.

తొలుత అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తన నామినేషన్ను అంగీకరించిన ఎన్నికల అధికారులు ఓటింగ్ సమయంలో ఒత్తిడికి లొంగి నిబంధనలకు విరుద్ధంగా తనను పోటీ నుంచి తప్పించి తన ప్రత్యర్థి అభ్యర్థిని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.

కాగా హైకోర్టులో పిటిషన్ ఫైల్ చేయగా పిటిషన్ ను స్వీకరించిన హైకోర్టు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు, ఎన్నికల అధికారులకు, అధ్యక్షుడుగా ప్రకటించిన ఎల్లంకి వంశీధర్ కు పర్సనల్ గా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈ కేసును జూన్ 7వ తేదీకి కోర్టు వాయిదా వేసినట్లు పిటిషన్ దారుడు సముద్రాల రమేష్ తెలిపారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి : ఏడీఏ స్వర్ణ విజయ్‌చంద్ర



సత్యమేవ జయతే - మధిర
మధిర : పంటల పండించే భూములను రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని మధిర ఏడీఏ స్వర్ణ విజయ్‌చంద్ర కోరారు. గురువారం మధిర మండలంలోని మాటూరు క్లస్టర్‌లో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ డిజిటల్ గ్రీన్ అనే ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ విజయ చంద్ర మాట్లాడుతూ.. మన ఆరోగ్యానికి హెల్త్ చెకప్ ఎలానో మన భూమికి భూసార పరీక్ష అలాంటిదే అన్నారు. ప్రతి మూడు సీజన్లకు ఒకసారి భూసార పరీక్ష చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ భూసార పరీక్ష వల్ల భూమిలో ఉండే పోషకాల విలువ తెలుసుకోవచ్చని, తద్వారా ఏ పంటలు వేసుకోవచ్చో తెలుస్తదన్నారు.రైతులందరూ మూస పద్ధతిలో పంటలు సాగు చేస్తే ఉపయోగం ఉండదని, అంతర పంటలు వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అలాగే ఆయిల్ పామ్ పంట వల్ల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. డిజిటల్ గ్రీన్ కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ.. భూసార పరీక్షలు కాకుండా ఫార్మ్ చాట్ అనే యాప్ ద్వారా రైతులకి సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురి రైతులకి చెందిన భూములకు భూసార పరీక్షలు నిర్వహించి వెంటనే సాయిల్ హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఏఓ సాయి దీక్షిత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కిశోర్, ఏఈఓ నిఖిత, రైతులు, డిజిటల్ గ్రీన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ధర్నా






సత్యమేవ జయతే - కొత్తగూడెం
కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో కిన్నెరసాని నీళ్లు ప్రతిరోజు అందించాలని, అలాగే డ్రైనేజీలు శుభ్రచేయాలని, అవసరమైన చోట కొత్త డ్రైనేజీలు, అంతర్గత సీసీ రోడ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.
ఇళ్ల స్థలం లేని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలన్నారు. 76 జీఓ క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించాలని, కోతులు, కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ మెంబర్ భూక్య రమేశ్, డి.వీరన్న, ఎస్.లక్ష్మి, నందిపాటు రమేశ్, జునుమాల నగేశ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.. సౌకర్యాలు లేకపోవడంపై ఆగ్రహం



సత్యమేవ జయతే – కొత్తకోట

కొత్తకోట : మండలంలోని పాలెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టెంట్లు , తూర్పార పట్టే ఫ్యాన్ లేకపోవడంపై ఆరా తీశారు. సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు, తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. వడ్లు సన్న రకమా , దొడ్డు రకమా అనేది శాస్త్రీయంగా ఎలా నిర్ధారిస్తావు క్యాలీపర్ మీటర్ ద్వారా చూపించమని కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి అడిగారు. ప్రామాణిక విలువలు ఏంటి అనేది చెప్పకపోవడంతో వెంటనే సెంటర్ ఇన్‌చార్జిని మార్చాలని ఆదేశించారు.
అదేవిధంగా ప్రతి సెంటర్లో శిక్షణ పొందిన వారిని మాత్రమే సెంటర్ ఇన్‌చార్జిగా నియమించాలని సూచించారు. వడ్లలో తాలు, గడ్డి అధికంగా కనిపించడంతో పెడస్టల్ ఫ్యాన్, పాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసి కొనుగోలు చేయాలని ఆదేశించారు. దొడ్డు రకం, సన్న రకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.

## అఖండ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్







సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్
మహబూబ్‌నగర్ : అఖండ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాకిస్థాన్ ఉగ్రవాదులు కుట్ర చేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో న్యాయవాదులు చేపట్టిన ర్యాలీకి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారతదేశంలో కులమతాల మధ్యన చిచ్చు పెట్టి దేశం లో అల్లర్లు సృష్టించేందుకు పన్నాగం పన్నారన్నారు. భారత ప్రభుత్వం , దేశ సైనికులు ఏ నిర్ణయం తీసుకున్నా రాజకీయాలకు అతీతంగా, పార్టీ భావ జాలాలకు అతీతంగా ఏకతాటి మీద ఉండి, అండగా ఉండాల్సిన సమయమని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే కశ్మీర్‌లో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతూ సందర్శకులతో కశ్మీర్ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు.
అక్కడ వారి జీవన ప్రమాణాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని, పాఠశాలలు కూడా అభివృద్ధి చేసుకుంటూ కులమతాలకు అతీతంగా సంతోషంగా జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, గుండా మనోహర్, వీరబ్రహ్మాచారి, రమాకాంత్ గౌడ్, మురళి కృష్ణ, లక్ష్మయ్య, కృష్ణయ్య, అనంతచారి, శ్రీపాదరావు, విక్రం గౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలి






### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.... అంగన్ వాడి టీచర్లకు మే నెల మొత్తం టీచర్ సెలవులు ఇవ్వాలి అన్నిసీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భారతీ మాట్లాడుతూ రాష్ట్రంలో బాగా ఎండలు ముదిరినందున మే నెల మొత్తం అంగన్వాడీ మినీ సెంటర్లకు సెలవులు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న డబ్బులు వెంటనే ఇవ్వాలని అధికారుల వేధింపులు ఆపాలని నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అదరపు కలెక్టర్కు ఇవ్వడం జరిగింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని, గతంలో సమ్మె సందర్భంగా చిన్న హామీలు ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని. ఎండాకాలం బాగా ముదురుతున్నందున చిన్న పిల్లలు అంగన్వాడి సెంటర్లకు రావడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం వెంటనే గుర్తించి సెంటర్లకు తప్పకుండా హాలిడేస్ ఇవ్వాలని ప్రభుత్వానికి కోరుతూనము. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నవీన్ అంగన్వాడి యూనియన్ నాయకులు కార్యకర్తలు రేణుక శారద లక్ష్మి సునీత భారతి సుజాత అండాలు ప్రమీల సునీత బాలమణి పెంటమ్మ వెంకటమ్మ నిర్మల విజయ లక్ష్మి అనసూయ బుజ్జమ్మ జమున అలవేలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీలకు మే నెల సెలవులు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా




సత్యమేవ జయతే - హనుమకొండ
హనుమకొండ : వేసవి తీవ్రత, వడగాలలును దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సెలువు ఇవ్వాలని అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా చేసారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఐక్యత వర్ధిల్లాలి, మే నెల సెలవులు ఇవ్వాలి, సిఐటియు జిందాబాద్, లేబర్ కోడ్లను రద్దు చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నట్లుగా మే మాసం సెలువులు ఇవ్వాలన్నారు.
అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలో మంచినీరు, మరుగుదొడ్లు, కరెంటు లాంటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. అంగన్‌వాడీ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, అంగన్‌వాడీ ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్‌కు నిధులను పెంచాలని, అంగన్ వాడీలకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, టీచర్స్ కు రూ.32 వేలు, ఆయాలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ పి. ప్రావీణ్యకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి శోభారాణి, జమున, యం.అరుణ, ఆర్ సత్తెమ్మ, బానోతు తిరుమల, మమత, ప్రమీల, లక్ష్మి, ఆర్ సునీత, బి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన పాలమూరు సాహితీ వేత్తలు




సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్
మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 22 మంది తెలుగు సాహితీ వేత్తలు గురువారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను సందర్శించారు. వరంగల్‌లోని సాహిత్య కారుల జన్మ స్థలాలను, నివాస స్థలాలను సందర్శనలో భాగంగా ఆర్ట్స్ కళాశాల మొదటి ప్రిన్సిపాల్ ప్రముఖ సాహిత్యవేత ఆచార్య రాయపోలు సుబ్బారావు పనిచేసిన చోటును సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. పాలమూరు జిల్లా నుంచి బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సాహిత్యకారుల వెంట ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, సాహితీ వేతలు రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి ఉన్నారు. సాహితీ వేత్తలకు కళాశాల గొప్పతనాన్ని ఆచార్య బన్న ఐలయ్య తెలియజేశారు ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి విద్యా కేంద్రమైన ఆర్ట్స్ కళాశాల 100 సంవత్సరాల చరిత్ర కలిగిన చారిత్రాత్మకమైన విద్యాసంస్థ అని తెలియజేశారు. పాలమూరు సాహిత్యవేతలకు ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ ఆదిరెడ్డి, హరికుమార్ బోధ నేతర సిబ్బంది ఉన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్సై రఘుపతి



సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్
మహబూబ్‌నగర్ : పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన సందర్భంగా విద్యార్థులు చల్లదనం కోసం చుట్టుపక్కల ఉండే కుంటలు, చెరువుల వద్దకు వెళ్లవద్దని రాయపోల్ ఎస్సై రఘుపతి సూచించారు. స్నేహితుల ప్రోద్భలంతో ఈతకు వెళ్లడం లాంటివి చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని పేర్కొన్నారు.
విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని చెరువులు, కుంటల వద్దకు ఎటువంటి రక్షణ సదుపాయాలు లేకుండా వెళ్ళనీయవద్దన్నారు. మండల ప్రజలు గ్రామాల్లో ఎవరైనా శుభకార్యాలకు, విహారయాత్రలకు వెళ్లినప్పుడు ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు. నగదు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. ఇతర గ్రామాలకు వెళ్లినప్పుడు సమాచారం పోలీసులకు అందించాలన్నారు.
వేసవిలో ఇంటికి తాళం వేసి బిల్డింగ్ పైన పడుకుంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దొంగతనాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే రాత్రి వేళల్లో సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బెట్టింగులు, మత్తు పదార్థాలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 72వ ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిస్తూ రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన ప్రగతి శిల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి. వై గీత.....




**అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు! ప్రభుత్వం నిర్వహించరాదు !! మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి.**

సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా...

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అలివేలు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ లు మాట్లాడుతూ 'మిస్ వరల్డ్' ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలి అప్పుల భారంతో కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు, పసిపిల్లలపై అమానుష అత్యాచారాలు , అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థ, ఆచార్యులు లేని విశ్వ విద్యాలయాలు, ఎండుతున్న పంట పొలాలు, రైతుల ఆత్మహత్యలు, మహిళా రైతుల కడగండ్లు వంటి అనేక సమస్యల పరిష్కారానికి కనీస చర్యలు తీసుకోవడం లేదు ప్రభుత్వాలు. రోజు, రోజుకీ పెరుగుతున్న కుల దురహంకార హత్యలు నిరోధించలేని పాలకులు అందాల పోటీలు మాత్రం నిర్వహించడం విషాదం. ఉద్యోగులకు జీతాలు, రిటైర్ అయినవాళ్ళకు పెన్షన్లు సకాలంలో చెల్లించడంలేదు. వృద్ధాప్య పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఆరు గ్యారంటీలు లాంటి పథాకాలను అమలుచేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు మాత్రమే ఉపయోగపడే యీ ప్రపంచ సుందరి పోటీలకు కోట్లాది రూపాయల కేటాయించటం ప్రజా విద్రోహమే అవుతుంది.

స్త్రీల శరీరాలకు కొలతలు విధించి, అశ్లీల ప్రదర్శనలతో తమ సౌందర్య ఉత్పత్తులను అమ్ముకోవడానికి సాధనాలుగా ఈ అందాల పోటీలను నిర్వహించడం దేశ ప్రతిష్టను ఏ విధంగా పెంచుతుందో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేయాలని కోరుతున్నాం.

మహిళల ఆకాంక్షలకు వ్యతిరేకంగా జరిగే ఈ 72వ ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ మహిళా, ప్రజా సంఘాలుగా ఏక కంఠంతో వ్యతిరేకిస్తున్నాం. శ్రమ సామర్థ్యాలు గుర్తిస్తూ, క్రీడా ప్రతిభలు , సాంకేతిక, మేధో నైపుణ్యాలు, వృత్తి సామర్థ్యాలు పెంపొందే శిక్షణలు చేపట్టాలి. పని స్థలాల్లో భద్రత, విద్య, వైద్య సౌకర్యాలు, ఉపాధి కల్పన, గ్రామీణ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి మహిళా సాధికారతకు తోడ్పడాలి. వ్యాయామం, గ్రంథ పఠనం వంటి అలవాట్లవైపు స్త్రీలను, పిల్లలను యువతను ప్రోత్సహించి తగిన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని గుర్తించాలి. ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, శారీరక శ్రమ వల్లనే నిజమైన, శ్రమైక సౌందర్యం కలుగుతుంది తప్ప కృత్రిమమైన, అసహజమైన హంగులద్దడం వల్ల కాదనే విషయాన్ని పిల్లలకు నేర్పించాలి. నిరర్థక, అనుత్పాదక కార్యకలాపాల కొరకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దేశాభివృద్ధికి ఆటంకమని పాలకులు గ్రహించాలి. సామ్రాజ్యవాద మార్కెట్ల విస్తరణలో భాగంగా జరిగే యీ ప్రపంచ సుందరి పోటీలు వ్యాపార ఉత్పత్తులను అమ్ముకోవడానికి రూపొందించబడినవిగా గ్రహించాలి. మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎరగా చూపి, మొత్తం భారతీయ స్త్రీలను సౌందర్య సాధనాలకు వినియోగదారులుగా మార్చడమే యీ పోటీల వెనక వున్న అసలు కుట్రగా గ్రహించాలని అన్నారు

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మల్లేష్ ,నాగభూషణం, వరమ్మ, భాగ్య, అంజమ్మ, నవీన్, సతీష్, మల్లికార్జున్, మహేందర్, వెంకటేష్, మల్లికార్జున్, సత్తయ్య, నర్సింలు, బాలు పాల్గొన్నారు

# రక్తదానం చేస్తే ఎన్ని లాభాలు ఉన్నాయో తెలుసా..? ఆశ్చర్యపోతారు..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

రక్తం మన శరీరానికి ఇంధనం లాంటిది. ఒక వాహనంలో ఎంత నాణ్యమైన ఇంధనం పోస్తే ఆ వాహనం ఎంత నాణ్యంగా, మన్నికగా నడుస్తుందో, మన శరీరంలో ప్రవహించే రక్తం కూడా వ్యర్థాలు, టాక్సిన్లు లేకుండా శుభ్రంగా ఉండాలి. అప్పుడే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోగాలు రాకుండా ఉంటాయి. రక్తం మనకు ఇంధనంగానే కాక శరీర భాగాలకు పోషకాలను, ఆక్సిజన్‌ను అందించేందుకు కూడా ఉపయోగపడుతుంది. వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు వ్యాధి నిర్ధారణ కోసం ముందుగా రక్త పరీక్షలనే చేస్తారు. రక్తాన్ని పరీక్షించడం ద్వారా అనేక విషయాలు తెలుస్తాయి. ఇలా మన శరీరంలో రక్తం కీలకపాత్ర పోషిస్తుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది తమకు కావల్సిన రక్తం సరైన సమయానికి అందక ప్రాణాలను కోల్పోతున్నారు.

కొత్త శక్తి వస్తుంది..

పలు రకాల వ్యాధుల బారిన పడిన వారితోపాటు సర్జరీలు చేయించుకునే వారికి కూడా అధిక మొత్తంలో రక్తం అవసరం అవుతుంది. అందుకు గాను బ్లడ్ బ్యాంకులు పనిచేస్తాయి. కావల్సిన రక్తాన్ని అందిస్తాయి. అయితే రేర్ బ్లడ్ గ్రూప్స్ అయితే రక్తం లభించడం కష్టమవుతుంది. దీంతో రోగికి చికిత్స అందించడం, ప్రాణాలను నిలబెట్టడం కష్టమవుతుంది. కనుకనే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని చెబుతుంటారు. అయితే రక్తదానం అంటే శరీరంలో ఉన్న శక్తిని అంతా కోల్పోయినట్లుగా కొందరు ఫీలవుతారు. కానీ ఇందులో ఎంత మాత్రం నిజం లేదు. ఎందుకంటే రక్తదానం చేస్తే శక్తిని కోల్పోరు సరికదా, కొత్త శక్తి వస్తుంది. అలాగే పలు లాభాలు కూడా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

హార్ట్ ఎటాక్స్ రాకుండా..

రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్తగా రక్తం తయారవుతుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. తరచూ రక్తదానం చేసేవారికి హార్ట్ ఎటాక్ లు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. కాబట్టి రక్తదానం చేస్తూ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే రక్తదానం చేయడం వల్ల రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడవు. కొందరికి రక్తం మరీ చిక్కగా ఉండడం వల్ల రక్తనాళాల్లో క్లాట్స్ ఏర్పడుతాయి. దీన్ని నివారించేందుకు రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతారు. అయితే ఇలాంటి వారు తరచూ రక్తదానం చేస్తుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల రక్తం పలుచగా మారడమే కాదు, రక్త నాళాల్లో ఏర్పడే క్లాట్స్ కరిగిపోతాయని, దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చని అంటున్నారు.

లివర్ ఆరోగ్యానికి..

రక్తదానం తరచూ చేయడం వల్ల శరీరంలో ఐరన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో కణాలు కొత్తగా ఏర్పడుతాయి. ఫలితంగా క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. రక్తదానంతో క్యాన్సర్ ను అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తరచూ రక్తదానం చేసే వారి రక్తం శుభ్రంగా ఉంటుందని తేలింది. రక్తంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. అలాగే శరీరం డిటాక్స్ అవుతుందని అంటున్నారు. రక్తదానం చేస్తుంటే శరీరంలో ఐరన్ లెవల్స్ పెరుగుతాయి. దీంతో లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. రక్తదానం చేయడం వల్ల సుమారుగా 600 క్యాలరీల వరకు ఖర్చవుతాయని అధ్యయనాల ద్వారా తేలింది. అందువల్ల తరచూ రక్తదానం చేస్తుంటే అధిక బరువు తగ్గి బరువు నియంత్రణలో ఉంటుందని అంటున్నారు. కాబట్టి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, దీంతో ఆరోగ్యంగా కూడా ఉండవచ్చని వైద్యులు చెబుతున్నారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# వికారాబాద్ మండలం మదనపల్లి వద్ద రూ. 4.45 కోట్లతో వికారాబాద్ కొత్తగడి నుండి బంట్వారం వరకు బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్.





సత్య మేవజయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని అనంతగిరి గుట్టలో రూ. 1.81 కోట్లతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డుకు ప్రారంభోత్సవం.

అనంతగిరిగుట్ట రహదారిలో మొక్కలను నాటిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన నాలుగు కాటేజ్ ల నిర్మాణాన్ని పరిశీలించిన సభాపతి ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను.గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా అయ్యాయి. కొత్తగా ఒక్క రోడ్డు వేయలేదు. ప్రజలు ఇబ్బందులు పడ్డారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక ముందుగా రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాను. పంచాయతీ రాజ్ రోడ్లు, రాష్ట్ర రహదారులకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నాను.

వికారాబాద్ నియోజకవర్గంలో ఆర్ ఆర్ బి రోడ్ల అభివృద్ధికి, విస్తరణకు సుమారు 270 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభించాం, కొన్ని పనులు పూర్తయ్యాయి.

# మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి : అదనపు కలెక్టర్ రాంబాబు



సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, మిల్లర్లు కూడా ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం అర్వపల్లి మండలం రామన్నగూడెంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఈ సెంటర్ ద్వారా 1,680 క్వి%శీ%టాల ధాన్యాన్ని మిల్లులకి ఎగుమతి చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి, తేమ శాతం 17 ఉండేలా కొనుగోలు కేంద్రాలకి తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకి ముందుగా వచ్చిన ధాన్యం ప్రకారం సీరియల్ నంబర్లు ఇవ్వాలని పేర్కొన్నారు.

# అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండాలని చూస్తున్నారా..? అయితే ఈ సరికొత్త డైట్‌ను పాటించండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

ఆరోగ్యంగా ఉండేందుకు మనకు అనేక రకాల డైట్స్ అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ సౌకర్యానికి అనుగుణంగా ఉండే డైట్‌ను పాటిస్తుంటారు. అయితే ప్రస్తుతం ఒక డైట్ మాత్రం బాగా ట్రెండింగ్‌లో ఉంది. అదే మైండ్ డైట్. రెండు రకాల డైట్‌లను కలిపి ఈ డైట్‌ను రూపొందించారు. మెడిటరేనియన్‌తోపాటు డ్యాష్ డైట్‌ను కలిపి మైండ్ డైట్‌ను రూపొందించారు. రష్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు ఈ డైట్‌కు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా పలు ఆహారాలను వారంలో నిర్దిష్టమైనన్ని సార్లు కచ్చితంగా తీసుకోవాలి. అలాగే కొన్ని ఆహారాలను తీసుకోవడం మానేయాలి. లేదా వారంలో చాలా తక్కువ సార్లు తీసుకోవాలి. ఇలా మైండ్ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

ఏం తినాలి..?

మైండ్ డైట్‌లో బాగంగా వారంలో కనీసం 6 సార్లు కూరగాయలు, ఆకుకూరలను తినాలి, పిండి పదార్థాలు లేని కూరగాయలను ఏదో ఒకటి కచ్చితంగా రోజూ తినాలి. వారంలో కనీసం 2 సార్లు బెర్రీలను తినాలి. వారంలో కనీసం 5 సార్లు నట్స్‌ను తీసుకోవాలి. రోజూ ఆలివ్ ఆయిల్‌ను వంటలకు కచ్చితంగా ఉపయోగించాలి. ఓట్ మీల్, బ్రౌన్ రైస్‌ను వారంలో కనీసం 3 సార్లు తినాలి. వారానికి ఒకసారి చేపలను కచ్చితంగా తినాలి. వారంలో 3 సార్లు బీన్స్, వారానికి 2 సార్లు చికెన్ లేదా కోడిగుడ్లను, రోజుకు ఒక గ్లాస్ వైన్‌ను (వీలుంటే) తాగాలి. ఇలా మైండ్ డైట్‌లో భాగంగా ఈ ఆహారాలను కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది.

ఏం తినకూడదు..?

మైండ్ డైట్‌ను పాటించే వారు మటన్ తినకూడదు. లేదా వారంలో ఒకసారి తినవచ్చు. అంతకు మించరాదు. వెన్న, నెయ్యి రోజుకు ఒక టీస్పూన్ మించకూడదు. చీజ్‌ను వారంలో ఒకసారి మాత్రమే తినవచ్చు. పేస్ట్రీలు, స్వీట్లను కూడా వారంలో ఒకసారి మాత్రమే తినాలి. వేపుళ్లను కూడా వారంలో ఒకసారి మించి తినకూడదు. ఇక మైండ్ డైట్‌ను పాటిస్తే అనేక లాభాలను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. మైండ్ డైట్‌ను పాటించడం వల్ల అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా వరకు తగ్గుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా వయస్సు మీద పడిన వారిలో అల్జీమర్స్ అధికంగా వస్తుంది. కానీ మైండ్ డైట్‌ను పాటిస్తే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే మెదడు యాక్టివ్‌గా మారి ఉత్తేజంగా పనిచేస్తుంది. బద్ధకం పోతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. వృద్ధాప్యంలో మతిమరుపు కూడా రాకుండా అడ్డుకోవచ్చు.

లాభాలు..

మైండ్ డైట్‌ను పాటిస్తే శరీరానికి అనేక విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, కె, బి విటమిన్లు పొందవచ్చు. ఫోలేట్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా లభిస్తాయి. ఇవి మెదడును సంరక్షిస్తాయి. కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. క్యాన్సర్, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. మైండ్ డైట్ వల్ల హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. మైండ్ డైట్‌ను పాటిస్తే తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అయితే ఈ డైట్‌ను పాటించడం అంత తేలికేమీ కాదని, న్యూట్రిషనిస్టులతోపాటు డాక్టర్ సలహాను పాటించి మాత్రమే ఈ డైట్‌ను అనుసరించాలని, అప్పుడే ఉత్తమ ఫలితాలను రాబట్టవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)




సత్యమేవ జయతే

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్టు : కటకం శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ గారు.కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది మరియు స్వచ్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం కోసం తీర్మానం చేయడం జరిగింది మరియు వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య వస్తే ఎలా సమస్య తీర్చాలి అని ప్రణాళిక తయారు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ గ్రామప్రజలు కృష్ణ పెంటయ్య ప్రవీణ్ రాణి కమలమ్మ శాంతమ్మ సుజాతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

సత్యమేవ జయతే



## చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ భారీగా తరలిరావాలని శుభప్రద్ పటేల్ పిలుపు..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే బీఆర్ఎస్ సభ చరిత్రలో నిలిచిపోతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ తెలిపారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు యావత్ రాష్ట్రం ఏకమవుతుందన్నారు. అన్ని దారులు ఎల్కతుర్తి వైపు అడుగేస్తున్నాయి. బండెనక బండి కట్టినట్టు అంతా సభా ప్రాంగణం వైపు కదం తొక్కుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ 25 వసంతాల పండగలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏ ప్రకటన చేస్తారనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. మార్పు పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఏమార్చి 16 నెలలు అవుతుంది. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఆశ చూపి నయవంచనకు గురిచేసింది. ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. మహాలక్ష్మీ పథకం కింద రూ.500 గ్యాస్ సబ్సిడీ వేస్తామని మోసం చేసింది. కేవలం రెండు, మూడు నెలలు మాత్రమే సబ్సిడీ వేసింది. ఆ తర్వాత రూ.50 మాత్రమే సబ్సిడీ వేస్తుంది. ఇదే విషయంపై ఇటీవల రేవంత్ సర్కార్ ప్రజాగ్రహానికి గురైంది. కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని ప్రజలు ఎండగట్టారు. రహదారిపైకి వచ్చి మరి తమ ఆగ్రహాన్ని వెల్లగక్కారు. రైతు భరోసా ఇవ్వలేదు. రేపు, మాపు అని కాలం గడుపుతుంది. రైతు భరోసా వేయలేదని మంత్రులే అంగీకరిస్తున్నారు. రైతు భరోసా సంక్రాంతికి వేస్తామని చెప్పి వాయిదాల పర్వం కొనసాగిస్తున్నది. తర్వాత జనవరి 26 అని ప్రకటించింది. అటు నుంచి మార్చి 31వ తేదీ డెడ్ లైన్ విధించింది. అలా రోజుకో మాట, పూటకో అబద్ధ చెప్పి కాలం వెల్లదీస్తుంది. రుణమాఫీపై రేవంత్ సర్కార్ కొర్రీలు పెట్టింది. తొలుత లక్ష వరకు మాఫీ చేస్తామని ఉదరగొట్టింది. ఆ లక్ష రుణమాపీలో లెక్కలేని ఆంక్షలు విధించింది. కొందరినీ ఎంపిక చేసి మరి రుణమఫీ చేసింది. 2 లక్షల వరకు రుణమాఫీ అని ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించింది. 2 లక్షల పైన ఉన్న రుణం ఉన్నవారు అప్పో సప్పో చేసి రుణం కట్టారు. అలాంటి వారికి రుణమాఫీ చేయలేదు. రుణమాఫీ కానీ వారి గ్రామ గ్రామాల్లో ఉన్నారు. రేవంత్ సర్కార్ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఆరుగాలం పండించిన పంటను కూడా రేవంత్ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు. కల్లాల నుంచి తీసుకొచ్చిన పంట మార్కెట్ కమిటీల్లో మగ్గుతున్నది. ఇటీవల కురిసిన అకాల వర్షంతో వరి, మిరప పంట తడిసింది. పంట తడిసి ముద్దవడంతో అన్నదాతలు అరణ్యరోదనకు గురవుతున్నారు. ఎన్నికల ముందు ఏ హామీలిచ్చారు..? ఇప్పుడేం చేస్తున్నారు అని రేవంత్ సర్కార్ ను నిలదీస్తున్నారు. రేవంత్ సర్కార్ దమననీతిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ వేదిక నుంచి ఎండగట్టనున్నారు. కేసీఆర్ సభకు 10 లక్షల పైచిలుకు జనం తరలి రానున్నారు. ఎల్కతుర్తి సభ నుంచి కేసీఆర్ సమర శంఖం పూరించే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల కాలంలో చేసిన దారుణాలను కళ్లకు కట్టినట్టు వివరిస్తారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వికారాబాద్ జిల్లా నుంచి భారీగా జనం తరలి రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులుశుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడకను కదం తొక్కాలని ప్రజలను కోరారు.

## నల్ల పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ,ఖేడ్ ఎమ్మెల్యే







సత్యమేవజయతేబిమనూర్మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం బోరంచ పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఈరోజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన నల్ల పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ శ్రీమతి డి. మాధురి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం గ్రామ పెద్దలు మరియు ఆలయ ప్రధాన అర్చకులు వారిని శాలువాతో సన్మానించడం జరిగింది అలాగే బోరంచ గ్రామంలోని పురాతన సంగమేశ్వర ఆలయానికి కూడా వెళ్లి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి, పిసిసి సభ్యులు కిషన్, దిగంబర్ రావు, సంగన్న న్యాయవాది, మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి,శేరి రాజు,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటీసీ పండరి రెడ్డి , బోరంచ గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమంకు హాజరై న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...





సత్య మేవజయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని అనంతగిరి గుట్టలో రూ. 1.81 కోట్లతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డుకు ప్రారంభోత్సవం.

అనంతగిరిగుట్ట రహదారిలో మొక్కలను నాటిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన నాలుగు కాటేజ్ ల నిర్మాణాన్ని పరిశీలించిన సభాపతి ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను.గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా అయ్యాయి. కొత్తగా ఒక్క రోడ్డు వేయలేదు. ప్రజలు ఇబ్బందులు పడ్డారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక ముందుగా రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాను. పంచాయతీ రాజ్ రోడ్లు, రాష్ట్ర రహదారులకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నాను.

వికారాబాద్ నియోజకవర్గంలో ఆర్ ఆర్ బి రోడ్ల అభివృద్ధికి, విస్తరణకు సుమారు 270 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభించాం, కొన్ని పనులు పూర్తయ్యాయి.

## రైతు బాంధవుడు మా ఎమ్మెల్యే కొండాపురం రైతుల కృతజ్ఞతలు బీడు భూములను పచ్చని పైరులుగా మార్చిన ఘనత అధిక దిగుబడులకు అద్దం పట్టింది బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాన బాధ్యత మనదే



(జోగులాంబ గద్వాల 25 ఏప్రిల్) కేటి దొడ్డి మండల్ కొండాపురం గ్రామంలో రైతులు ఆనందానికి అవధులు లేవు ఆనందంతో అర్షద్వానాలతో అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు ర్యాలంపాడు రిజర్వాయర్ 104 ప్యాకేజీ ద్వారా చివరి ఆయకట్టు గ్రామాలకు గంగనపల్లి,ఈర్లబండ, వెంకటాపురం, ఇరుకుచేడు, కొండాపురం, గువ్వల దీన్నే వరకు పంటలు ఎండకుండా సకాలంలో నీరు అందించి రైతులు పంటలను కాపాడి అధిక దిగుబడులకు కారణమైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారికి కొండాపురం గ్రామ రైతుల తరపున వాగుల రంగాస్వామి కృతజ్ఞతలు తెలిపారు వారితోపాటు గ్రామ రైతులు రాజేష్ , యు తిమ్మారెడ్డి,నక్క శేఖర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పవన్ కుమార్, (సుభాష్) రంగారెడ్డి , నారాయణరెడ్డి, లింగమ్మ గారి పద్మా రెడ్డి, అధిక పంటలు పండినందుకు ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి ఫోటో పెట్టుకుని వరి కోత మొదలుపెట్టారు గద్వాల ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు

## తెలంగాణలో హై అలర్ట్!పోలీసుల తనిఖీలు ముమ్మరం...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.పహల్గాంలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికలతో తెలంగాణలో హై అలర్ట్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉగ్రవాదుల అవకాశాలపై వచ్చిన విశ్వాసనీయ సమాచారంతో రాష్ట్ర పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తమైంది..

ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని కేంద్రంగా చేసుకొని హెచ్ఐసిసి సైబరాబాద్ పరిసరాల ప్రాంతాల్లో కఠినమైన భద్రత చర్యలు చేపట్టాయి. తెలంగాణ ముఖ్య రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర పోలీస్ యంత్రాంగా న్ని అలర్ట్ చేసారు.

రాష్ట్ర రాజధాని హైదరా బాద్ లో ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టాలని, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానా స్పద వ్యక్తులను అదుపు లోకి తీసుకోవాలని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి.

తెలంగాణ సహ సహ ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రా లన్నిటికీ గురువారం కేంద్ర నిఘా వర్గాలు ఈ హెచ్చ రికలు జారీ చేశాయి.అన్ని రాష్ట్రాలు, సరిహద్దు ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఈ మేరకు ఇప్పటికే పలు రాష్ట్రాల్లో, దేశ సరిహద్దుల్లో అదనపు భద్రతా బలగాలు మోహరించాయి.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్నాయి. ఏ క్షణమైనా యుద్ధం ముంచుకు రావొచ్చునేమో అనే అనుమానాలు ఇరు దేశాల్లోనూ వ్యాపించాయి..

## మేనం శ్యామ్ అరెస్ట్ - అప్రజాస్వామీకం ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని జర్నలిస్టులు అడుగుతే తప్పేంటి. ప్రశ్నిస్తే దాడులు అరెస్టులు తప్పవా ! చట్టం ఎవరికి తలవంచుతుంది (టెంజు) వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గణపురం శ్రీనివాస్....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..నేటి ప్రపంచంలో ప్రశ్నిస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుంది. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 (టెంజు) ఎలక్ట్రానిక్ మీడియా వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఘనపురం శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజానికి , ప్రజలకు కావలసిన అవసరం ఉన్న మెసేజ్ ఇస్తే , ప్రజలను మేల్కొల్పితే ఏదో తప్పు చేసినట్టు అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రశ్నిస్తున్న మేనం శ్యామ్ జర్నలిస్ట్ పై అక్రమ అరెస్టు అప్రజాస్వమికం సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గొంతెత్తి నిరంతరం తన గొంతుకై పోరాడుతున్న మేనం శ్యామ్ పై రాజకీయ ఉద్దేశంతోనే కక్ష సాధింపుకు పాల్పడడం దుర్మార్గమని ఇట్టి చర్యను తెలంగాణ సమాజం మొత్తం చూస్తుందని, అక్రమ కేసులు నమోదు చేయడం , ప్రశ్నిస్తే దాడులు అరెస్టు లు తప్పవా , స్టేజ్ మీద రాజకీయ నాయకులు ఉపన్యాసం ఇస్తూ సమాజంలో ప్రతి విషయాన్ని ప్రశ్నించాలని చెప్పడం హాస్యాస్పదం నాడు ప్రశ్నిస్తే సంకెళ్లు అరెస్టులు తప్పట్లేదు , ఏదైనా సమస్య వస్తే సంబంధిత వ్యక్తులకు న్యాయం చేయాలని కోరుతే నన్నే ప్రశ్నిస్తవా ! నాకు చెప్పే స్థాయి వుందా నీకు అని బెదిరిస్తు మాట్లాడుతూ పైగా అక్రమ కేసులు పెట్టి నిర్బంధించాలని చూడడం ప్రజాస్వామ్యంలో కరెక్టు కాదని , చట్టం ఎవరికి చుట్టంలా పనిచేస్తుందో ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలో అన్ని బయట పెడతారని నిజమైన జర్నలిస్ట్ అన్యాయాన్ని , అక్రమాలను ప్రశ్నిస్తూ వుంటారని అలాంటి వ్యక్తే మేనం శ్యామ్ ఉత్తమ జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వ్యక్తి , బ్లాక్ మెలింగ్ చేసే వ్యక్తి కాదాని తనకు తెలంగాణ సమాజంలో మంచి పేరు ఉన్న వ్యక్తి మెనం శ్యామ్ అని గుర్తు చేశారు. ప్రశ్నిస్తున్న జర్నలిస్టులకు అరెస్టులు తప్పవని ప్రజాస్వామ్యంలో అరెస్టులతో గొంతునొక్కే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ.




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..

కశ్మీర్‌లోని పహల్గాంలో దాడిని నిరసిస్తూ వికారాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు నూలి బసవరాజ్ మాట్లాడుతూ.. పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనకు కారకులైన వారిని ఎవరిని వదిలి పెట్టొద్దని కేంద్రానికి లేఖ రాశారు. ఆ లేఖను వికారాబాద్ ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో.. బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి , ఉపాధ్యక్షుడు శంకరయ్య , కోశాధికారి మోహన్ రాథోడ్, లైబ్రేరియన్ సాయి కుమార్ తో పాటు న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పండ్లు పంపిణీ





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా : శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ వెస్ట్ జోన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోఇటీవల విడుదల అయిన జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల అయిన సందర్భంగా ఆల్ ఇండియా లెవెల్స్ మొదటి ర్యాంక్, ఓపెన్ క్యాటగిరి లో 100 లోపు 10 ర్యాంకులు, 500 లోపు 31 ర్యాంకులు సాధించిన సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల ఏ, జి, ఎం, తాటి రాంబాబు,డీన్ బాలకృష్ణ, వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా శ్రీ చైతన్య కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని,ఇంటర్ మీడిఎట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు,విద్యార్థిని విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటన లో భాగంగా ఈ రోజు వికారాబాద్ లో ర్యాలీ నిర్వహించి, పలువురికి స్వీట్స్ పంపిణీ చేసి,ప్రభుత్వ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏరియా ఇంచార్జ్ అశోక్, ఎండి గౌస్ ప్రిన్సిపాల్స్ చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్,శ్రీధర్,పి ఆర్ ఓ సంతోష్ , నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎడిటోరియల్

# అమ్మ భాష తెలుగు అమృతమయం

ప్రపంచంలోనే తొలి లిఖిత సాహిత్యం సంస్కృత భాషలో ఉంది. సంస్కృత భాషను అమరవాణి, దేవభాష, సురభాష, గీర్వాణి అని వివిధ పేర్లతో పిలుస్తారు. భారతదేశంలో 2001 లెక్కల ప్రకారం పద్నాలుగు వేల నూటముప్పై మంది సంస్కృతాన్ని మాట్లాడుతున్నారు. ప్రజల వాడుకలోలేని భాషను మృతభాష అంటారు. భారతదేశంలో సంస్కృత భాష సాహిత్యపరంగా నిద్రాణమై ఉంది. ప్రజల వాడుకపరంగా మృతభాషగా ఉంది. భారతీయ సాహిత్యమంతా మా యూరోపియన్ గ్రంథాలయంలోని ఒక అలమారులోని ఒక అరతో సరిపోతుంది అన్నాడు మెకాలే. ఈయన భారతీయ ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతి, యాజ్ఞవల్క స్మృతి, ఆనాటి మత, సాంఘిక, సామాజిక, ఆచార వ్యవహారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. శాస్త్రీయ విద్యను భారతీయ ప్రజలకు అందించాల్సిన ఆవశ్యకతను గుర్తించి మినిట్ ఆన్ ఎడ్యుకేషన్ కీలక విద్యాపత్రాన్ని 1835లో తయారు చేశాడు. భారతదేశంలో ఆంగ్లేయ విద్యావిధానాన్ని అమలు చేయడంతో ఆంగ్ల విద్యా బోధనకు పునాది, సంస్కృత భాషకు సమాధి కట్టబడింది. వలసపాలనలో పరిపాలనా భాషగా ఆంగ్లం ప్రోత్సహించబడింది. అప్పటివరకు భారతీయ విద్యాబోధనలోనున్న సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషలు కనుమరుగయ్యాయి. సాధారణ ప్రజల వ్యవహారంలో లేకపోవడం, అందరికీ విద్య అందుబాటులో లేకపోవడం, సంస్కృత భాషకు దైవత్వం ఆపాదించడం వంటివి సంస్కృత భాష భారతదేశంలో అంతరించడానికి మరికొన్ని కారణాలు. భారతీయ భాషల పుట్టుకను కాల్డ్వెల్ ఆర్య భాష, ద్రవిడ భాషగా నిర్ణయించాడు. విశాల భారతీయ భాషా కుటుంబం ఆధిపత్య ఆంగ్ల భాషా ప్రభావం చేత ఛిన్నాభిన్నమైంది. తెలంగాణ ప్రాంతంలో చారిత్రకంగా సంస్కృత భాష ప్రాచీన కాలంలో ప్రాకృత భాషను మింగేసింది. నిజాం సంస్థానంలో తెలుగు భాషను ఉర్దూ మింగేసింది. ఆధునిక కాలంలో ఆంగ్లం ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ప్రజల నిత్యజీవిత వ్యవహారాలు, విద్యావసరాలు, సాహిత్య సృష్టి, సాంస్కృతిక, చారిత్రక, రాజకీయ, ఆత్మగౌరవ చిహ్నంగా భాష ఉన్నన్ని రోజులు అమృత భాషగా ఉంటుంది. స్వాతంత్ర్యం తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాషాత్మగౌరవం చూపింది మనమే. తెలుగు భాషకు ప్రాచీన హోదా గుర్తింపునకు తెలంగాణ శాసనాలే ఆధారమయ్యాయి. తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య, సాంస్కృతిక వైభవం ఉంది. సంస్కృత భాషకు సమానమైన ప్రాచీన హోదా, రాజ్యాంగ గుర్తింపు ఉంది. ఆధునిక సాంకేతిక ఉపకరణాలన్నీ చక్కగా తెలుగును ధరించాయి. కృత్రిమ మేధ సైతం తెలుగు భాషను చక్కగా అర్థం చేసుకుంటుంది. మారగలిగే స్వభావమున్న భాష ఎప్పటికీ నిలబడగలుగుతుంది. సులువుగా వ్యాప్తి చెందుతుంది. ఆధాన ప్రధానాలతో తెలుగు భాష చక్కగా విస్తరించి, 2011 లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా మాట్లాడే భాషల్లో హిందీ, బెంగాలీ తరువాత రెండవ స్థానంలో ఉంది. సైద్ధాంతికతకు సంబంధించినది భాష అంటాడు హెగెల్. మానవ జ్ఞానాన్ని, అనుభవాలను తరువాత తరానికి అందించేది విద్య. ఇది భావితరానికి చుక్కాని. జ్ఞాన ప్రసారానికి వాహిని భాష. మాతృభాషలో జ్ఞానప్రసారం జరిగితే సృజనాత్మక శక్తి పెరుగుతుంది. దేశవ్యాప్తంగా పన్నెండవ తరగతి వరకు పాఠశాల విద్యగానే పరిగణిస్తారు. తెలుగు రాష్ట్రాలలో ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి ఇంటర్మీడియట్ బోర్డును 1971లో స్థాపించారు. విద్యార్థులకు ప్రథమ భాషగా ఆంగ్లం, ద్వితీయ భాషగా తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, తమిళం, కన్నడ, ఒరియా, మరాఠి, తృతీయ భాగంగా ఆప్షనల్ సబ్జెక్ట్స్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే తెలంగాణలో తెలుగు ద్వితీయ భాషగా, ఆప్షనల్ భాషగా విద్యార్థులు ఎంపిక చేసుకోవడమేమిటని చాలాకాలంగా విద్యావేత్తలు, మాతృభాషాభిమాన సంస్థలు, వ్యక్తులు ఆందోళనను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అయినా విద్యావిధానం, ఉపాధి అవకాశాలు, తల్లిదండ్రుల ఆశలపేరుతో ఇన్నాళ్ళు నెట్టుకొచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు బోధించే అధ్యాపకులు మాత్రమే ఉన్నారు. సంస్కృత భాషా బోధనకు అధ్యాపకులు లేరు. తాజాగా ఇంటర్మీడియట్ బోర్డు సంస్కృత భాషను ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా తీసుకునే విద్యార్థుల సంఖ్య, అవసరమయ్యే సంస్కృత అధ్యాపకుల సంఖ్య కోసం విచారిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. 2000 సంవత్సరం తరువాత రాష్ట్రంలో విద్య వేగంగా ప్రైవేటీకరణకు గురైంది. కార్పొరేట్ విధానంతో తల్లిదండ్రులను ఆకట్టుకోవడంలో సఫలమైంది. ఇంటర్మీడియట్ విద్య మరింత వ్యాపార గుత్తాధిపత్యంతో ఒకరు ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఇప్పుడు ప్రైవేటు కళాశాలల్లో దాదాపుగా ద్వితీయ భాషగా సంస్కృత భాషనే ఉంది. విద్యార్థులు మార్కుల కోసం తెలుగును కాదని సంస్కృత భాషనే ఎంచుకుంటున్నారనేది బహిరంగ రహస్యం. విద్యలో శాస్త్రీయత ఉండాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం 2020లో కూడా మాతృభాషకే పట్టం కట్టింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆంగ్లాన్ని ప్రథమభాషగా, ద్వితీయ భాషగానున్న తెలుగు స్థానంలో సంస్కృత భాషకు చోటిస్తే తల్లి భాషను శాశ్వతంగా పిల్లల నుండి వేరవుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాలోనూ కౌలు రైతులకు సమస్యలే



భారత దేశంలోను, అమెరికాలోను కౌలు రైతుల చట్టాలు, సమస్యలు, భూకామందుల దోపిడీ దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. అమెరికాలోని వ్యవసాయ కుటుంబాల మొత్తం జనాభా 2 శాతం మాత్రం ఉంటే, భారత దేశంలో 68% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న వ్యవసాయ వ్యత్యాసం ఇదే. ఉద్యమాలు లేదా వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల ఫలితంగా పాలక ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కౌలుదారీ చట్టాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు కౌలుదారీ చట్టాలు చేశాయి. 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956లో చేసిన ఆంధ్రా కౌలుదారీ చట్టం, 2011లో అధీకృత కౌలుదారీ చట్టం, 2019లో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదార్ల రక్షణ చట్టం మొదలైనవి రైతాంగ ఉద్యమాల ఫలితంగా వచ్చినవే. ఈ అన్ని చట్టాలలోనూ కౌలు ఒప్పందం ఉండాలని, సంస్థాగత రుణాలు, పంట నష్టపరిహారాలు పొందటానికి భూయజమాని అనుమతి ఉండాలని పేర్కొన్నాయి. ఆ విధంగా కౌలుదారీ చట్టాలు అలంకారప్రాయంగా మారాయి. అమెరికాలోనూ కౌలు చట్టాలు ఈ విధంగానే ఉన్నాయి. అమెరికా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 2017లో 90 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంటే, 2024 నాటికి 87 కోట్ల, 60 లక్షలకు తగ్గిందని, తగ్గుదల 3 శాతమని ఎకనమిక్స్ రీసెర్చ్ సర్వీసు ద్వారా తెలియచేయబడింది. 2017 వ్యవసాయ కమతాలు 20 లక్షల 40 వేలు ఉండగా, 2022 నాటికి 20 లక్షల 3 వేలకు తగ్గాయి. 2000 సంవత్సరంలో అమెరికాలో సగటు కమతం భూమి 442 ఎకరాలు కాగా, 2022 నాటికి 441 ఎకరాలకు పెరిగింది. అమెరికాలో 50 ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగిన చిన్నకమతాలు 6 లక్షల, 71 వేలు ఉన్నాయి. ఈ కమతాలు సంఖ్య తగ్గటం, మధ్యస్థ భూకమతాలు కూడా తగ్గటం వలన 2 వేల ఎకరాల కన్నా ఎక్కువ భూ విస్తీర్ణం కలిగిన కమతాలు పెరిగి సగటు కమతం భూ విస్తీర్ణం పెరిగింది. సంవత్సరానికి 3 లక్షల 50 వేల డాలర్ల కన్నా తక్కువ ఆదాయం వచ్చిన కమతాలను చిన్న కమతాలు అంటారు. ఇవి మొత్తం కమతాల్లో 86% గా (10 లక్షల 72 వేలు) ఉన్నాయి. సంవత్సరానికి 10 లక్షల డాలర్ల కన్నా ఎక్కువ ఆదాయం పొందే వాటిని పెద్ద కమతాలు అంటారు. మొత్తం కమతాల్లో ఇవి 4%గా ఉన్నాయి. వీటి మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 48 శాతంగా ఉంది. అమెరికాలో వ్యవసాయ భూమి ఎక్కువ భాగం (సుమారు 60 లేక 70%) వ్యక్తిగత లేదా కుటుంబ కమతాలుగా ఉంది. 2014 లో ఒక సర్వే ప్రకారం 96% కమతాలు కుటుంబ యాజమాన్యంలో ఉన్నాయి. ఇవి 52 కోట్ల, 80 లక్షల ఎకరాలు కలిగి ఉన్నాయి.

అమెరికాలో కౌలు సేద్యం కీలక పాత్ర పోషిస్తున్నది. మొత్తం రైతుల్లో 28% అంటే 5 లక్షల, 70 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. సేద్యంలో, ఉత్పత్తిలో కౌలు రైతులు ముఖ్య భూమిక వహిస్తున్నారు. మొత్తం వ్యవసాయ భూమిలో 40 శాతం (35 కోట్ల, 30 లక్షల ఎకరాలు) కౌలు రైతులు సేద్యం చేస్తున్నారు. ఇందులో 80 శాతం ఎటువంటి వ్యవసాయం చేయని భూకామందుల భూములే ఉన్నాయి. భారత దేశంలో లాగానే అమెరికాలో కూడా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పంట రుణాలు కౌలు రైతులకు అందటం లేదు. కౌలు ఒప్పందం కూడా సంవత్సరం లేదా అంతకన్నా తక్కువగా ఉంది. చాలా కౌలు ఒప్పందాలు ముఖ్యంగా చిన్న రైతులు చేసుకునే ఒప్పందాలు భారత దేశంలో లాగానే నోటి మాటపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల చట్టపరమైన కౌలు గుర్తింపు ఉండదు. అమెరికా వ్యవసాయ శాఖ కార్యక్రమాల్లో (సబ్సిడీలు, రుణాలు) దరఖాస్తు చేసుకునేందుకు కౌలు రైతులు ఫార్మర్ ఆపరేటింగ్ ప్లాన్ సమర్పించాలి. ఇందుకు కౌలు ఒప్పందం లేదా భూమి యజమాని నుండి లిఖితపూర్వక అనుమతి అవసరం. ఫలితంగా చాలా మంది కౌలురైతులు సబ్సిడీలు, రుణాలు పొందలేకపోతున్నారు. 2022లో అమెరికా ప్రభుత్వం రైతులకు 15.6 బిలియన్ డాలర్ల సబ్సిడీలను ప్రకటించింది. 1995 నుండి 2021 వరకు 478 బిలియన్ డాలర్ల సబ్సిడీలు పంపిణీ చేయబడ్డాయి. ఇడబ్లుజి (ఎన్విరాన్‌మెంట్ వర్కింగ్ (గ్రూపు) నివేదిక ప్రకారం అందులో పైస్థాయిలో ఉన్న (పెద్ద, ధనిక కమతాలు) భూ యజమానులే 79% (సుమారు 377 బిలియన్ డాలర్లు) సబ్సిడీల రూపంలో పొందారు. అతి చిన్న కమతాలు కలిగిన 80% రైతులు కేవలం 9% సబ్సిడీలు మాత్రమే అందాయి. కౌలు రైతులు సబ్సిడీలకు అర్హులైనా చాలా సందర్భాల్లో భూయజమానులే వాటిని పొందారు. సబ్సిడీలు పొందటానికి రైతు సంవత్సర ఆదాయం 9 లక్షల డాలర్ల కన్నా తక్కువ ఉండాలి. ఈ నిబంధన ప్రకారం చిన్న రైతులకే ఎక్కువగా సబ్సిడీలు అందాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం లేకపోవటం, భూయజమాని అనుమతి పత్రం లేకపోవటంతో కౌలు రైతులు సబ్సిడీలకు దూరంగా ఉన్నారు. అమెరికాలో నేడు కౌలు రైతులు సంక్షోభంలో ఉన్నారు. కౌలు రైతులకు సొంత భూమి లేకపోవటం, భూమిని అధిక రేటుకు కౌలుకు తీసుకోవటం, పంట ఖర్చులు పెరగటం, పండించిన పంటలకు తగిన ధరలు లభించకపోవటం, వాతావరణ మార్పులు కౌలు సేద్యం పై ప్రతికూల ప్రభావం చూపటం, సబ్సిడీలు, రుణాలు అందకపోవటం, దేశంలో ఆర్థిక మాంద్యం ఎర్పడినప్పుడు కౌలు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపటం కౌలు సేద్య సంక్షోభానికి కారణంగా ఉంది. ఫలితంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. అమెరికాలోని సెంట్రల్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రీవెన్సన్ (సిడిసి) ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం వ్యవసాయం, అటవీ, మత్స్యరంగాల్లో పని చేసే వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్ష మందిలో 36 గా ఉంది. ఇది సాధారణ జనాభా మరణాల రేటు (లక్షకు 14.4) కన్నా చాలా ఎక్కువగా ఉంది. 2020లో యూనివర్శిటీ ఆఫ్ ఐవోవా అధ్యయనం ప్రకారం రైతులలో వ్యవసాయ సంబంధిత వృత్తుల్లో ఉన్న వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్షకు 43.7గా ఉంది. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీలు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహాయాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే. అందుకు భిన్నంగా వ్యవసాయ చట్టం ఉండదు. భూమిలేని కౌలురైతులకు అవసరం మేరకు భూపంపిణీ చేయాలి. సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, రుణాలు కౌలు రైతులకే ఎక్కువ అందాలి. పంటలకు తగిన ధరలు లభించాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం జరగాలి. పెద్ద భూక్షేత్రాలపై భూపరిమితి విధించి మిగులు భూములు భూమిలేని కౌలురైతులకు పంపిణీ చేయాలి. ఇవి అమలు జరిగితేనే అమెరికాలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించబడతాయి. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీ లు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూ ర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహా యాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబు తున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే.

# పంచాయతీల బలోపేతానికి చర్యలేవి?




చారిత్రకంగా భారతదేశంలో మొట్టమొదట చోళుల పరిపాలన వ్యవస్థ 'స్వయం పరిపాలన'కు నాంది పలికింది. స్వాతంత్ర్య అనంతరం మన దేశంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలన కోసం మూడంచెల 'పంచాయతీరాజ్ వ్యవస్థ'ను ఏర్పాటు చేయడం జరిగినది. ఇది కిందిస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది. అదే విధంగా స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష వేదికగా నిలిచింది. భారత దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 1952లో సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని(సిడిపి) ప్రారంభించింది. తదుపరి జాతీయ విస్తరణ సేవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం లేకపోవడంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవాపథకం క్షేత్రస్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయాయి. వీటి అమలు విధానాన్ని అధ్యయనం చేసి వాటిని మరింత పటిష్టం చేయడానికి అవసరమైన సూచనల కోసం భారత ప్రభుత్వం 1957లో బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ సూచించిన ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానమే నేటి మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు దారితీసింది. తదుపరి అనేక కమిటీల సిఫార్సుల మేరకు బలమైన మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా, రెండవది ఆంధ్రప్రదేశ్. ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో స్థానిక సంస్థల పరిపుష్టం చేయడానికి 73 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. దీనిని 1993, ఏప్రిల్ 24 నుంచి అమలు చేయడం జరిగింది. భారత ప్రభుత్వం అధికారికంగా 2010 నుండి ప్రతి ఏటా ఈ రోజు 'జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం' గా నిర్వహించడం జరుగుతుంది. ఈ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగం 9వ భాగంలో పంచాయతీల పేరుతో ఒక కొత్త అధ్యయనం చేర్చి అధికరణ 243ఎ నుండి 243ఒ వరకు నిబంధనలు పొందుపరిచారు. అదే విధంగా రాజ్యాంగంలో 11 షెడ్యూల్ అదనంగా చేర్చి, పంచాయతీరాజ్ సంస్థలు నిర్వర్తించాల్సిన 29 విధులను కూడా పొందుపరచారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో40వ అధికరణం ఆచరణీయ కార్యక్రమానికి నిదర్శనంగా పంచాయితీ రాజ్ వ్యవస్థను పేర్కొనవచ్చు. 73వ రాజ్యాంగ సవరణ పంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగపరమైన హోదా కల్పించడం జరిగింది. దీనిని మొదట అమలుపరిచిన రాష్ట్రం మధ్యప్రదేశ్. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో మండల పంచాయతీ, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. వీటి సభ్యులందరూ ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. పంచాయతీరాజ్ వ్యవస్థ మౌలిక విభాగం గ్రామం.

గ్రామస్థాయిలో గ్రామసభలు రాష్ట్ర శాసనసభ నిర్దేశించిన విధంగా నిర్వహించబడతాయి. గ్రామసభలు గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి ఆమోదిస్తాయి. గ్రామపంచాయతీ పౌరసరఫరాల కల్పన, మంచినీటి సరఫరా, పరిశుభ్రత, వీధిదీపాల నిర్వహణ, రోడ్లు, జననమరణాలు నమోదు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం లాంటి అనేక అంశాలను నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషించినా, క్షేత్ర స్థాయిలో అనేక వైఫల్యాలను చవిచూడడం జరుగుతున్నది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామసభలే నిర్వహించాలి. కానీ ఆచరణలో జరగడం లేదు. ఆర్థిక వనరుల కొరత స్థానిక సంస్థల స్ఫూర్తిని నీరుగారుస్తున్నాయి. మహిళలకు బలహీనవర్గాల వారికి చట్టపరంగా సముచిత ప్రాధాన్యత కల్పించినప్పటికీ ఆచరణలో ఆశించినమేరకు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారు. దీనికిగల కారణం తరతరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయాలు, కుల వ్యవస్థ, పురుషాధిపత్యం అని పేర్కొనవచ్చు. పేదరికం, నిరక్షరాస్యత, రాజకీయ చైతన్యం లేకపోవడం వల్ల స్థానిక సంస్థల పనితీరుకు అడ్డంకిగా మారుతున్నాయి. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వడం వలన కూడా రాష్ట్రప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం, ఆర్థిక సంఘం సిఫార్సులను కూడా బేఖాతరు జరుగుతుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలోనీ లోపాలను సవరించి మరిన్ని అధికారాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 రూపొందించడం జరిగింది. ఆచరణలో మాత్రం పటిష్టంగా ముందుకుపోవడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గత సంవత్సర కాలంనుంచి పంచాయతీ ఎలక్షన్లు జరగడం లేదు. దీంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కూడా రాక పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతున్నది. 11వ షెడ్యూల్లో పొందుపరిచిన అంశాలను పూర్తిగా స్థానిక సంస్థలకు బదిలీ జరగకపోవడం వలన వాటి పనితీరు దెబ్బ తింటున్నది. గ్రామస్థాయిలో ప్రభుత్వం నెలకొల్పిన అనేక సంఘాలు, కమిటీలు సమాంతర వ్యవస్థలుగా మారి పంచాయతీలను బలహీనపరిస్తున్నాయి. ఈ మధ్య పంచాయతీ పాలకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న రాజకీయ జోక్యం వలన పాలకవర్గం ప్రభుత్వ ప్రతినిధులకు అనుచరులుగా మారి పంచాయతీల స్వతంత్రను దెబ్బ తీస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల పనితీరును బలోపేతం చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా దేశంలో ప్రతి జిల్లాలో జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేసి, పంచాయితీలకు అన్ని అధికారుల బదిలీ చేసి రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయ నిధులను కేంద్రం మంజూరు చేయాలన్నది. పంచాయతీలకు పలు అంశాలపై పన్నులు విధించే అధికారం కల్పించాలని, ఇ -పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది. అదే విధంగా రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కూడా అనేక సూచనలు చేసింది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ స్వయం ప్రతిపత్తి కల్పించడమే కాకుండా, స్థానిక సంస్థలకు జవాబుదారీగా ఉన్నాయి. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు పరచి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. అప్పుడే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది.

# ఆర్‌సీబీ ఆహా.. చిన్నస్వామిలో తొలి విజయం









బెంగళూరు: ఐపీఎల్-18లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అదరగొట్టింది. ఈ సీజన్‌లో ప్రత్యర్థులను వారి సొంతగడ్డపై మట్టికరిపిస్తున్న బెంగళూరు..చిన్నస్వామిలో హ్యాట్రిక్ ఓటముల తర్వాత తొలి విజయాన్ని నమోదు చేసింది. గురువారం రాజస్థాన్ రాయల్స్‌తో హోరాహోరీగా జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో బెంగళూరు.. ప్రత్యర్థిని 11 పరుగుల తేడాతో ఓడించింది.206 పరుగుల భారీ ఛేదనలో రాజస్థాన్.. 194/9 వద్దే ఆగిపోయింది. యశస్వి జైస్వాల్ (19 బంతుల్లో 49, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), ధ్రువ్ జురెల్ (34 బంతుల్లో 47, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) పోరాడినా ఆఖర్లో తడబడ్డ రాజస్థాన్‌కు మరో అపజయం తప్పలేదు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 70, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), దేవ్‌దత్ పడిక్కల్ (27 బంతుల్లో 50, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ శతకాలతో చెలరేగడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205/5 పరుగుల భారీ స్కోరు సాధించింది.

భారీ ఛేదనను రాజస్థాన్ దూకుడుగానే ఆరంభించింది. భువీ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన యశస్వి.. వైభవ్ (16)తో కలిసి తొలి వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దయాల్ రెండో ఓవర్లో 4, 4, 6తో రెచ్చిపోయిన జైస్వాల్.. హాజిల్‌వుడ్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు దంచాడు. భువీ 5వ ఓవర్లో తొలి బంతిని ఎక్స్‌ట్రా కవర్స్ దిశగా భారీ సిక్సర్ బాదిన వైభవ్.. రెండో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. హాజిల్‌వుడ్ 6వ ఓవర్లో రెండు బౌండరీలతో పాటు ఓ సిక్సర్ కొట్టిన జైస్వాల్.. షార్ట్ లెంగ్త్ బంతిని ఆడబోయి మిడ్‌వికెట్‌లో షెపర్డ్‌కు దొరికిపోయాడు. క్రీజులోకి రావడంతోనే సిక్సర్‌తో బాదుడు మొదలెట్టిన నితీశ్ (28).. దయాల్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు రాబట్టాడు.

9 ఓవర్లకే వంద పరుగుల మార్కును దాటిన రాజస్థాన్.. స్పిన్నర్ల రాకతో తడబడింది. పది బంతుల్లోనే రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో జోరు మీద కపిపించిన సారథి రియాన్ పరాగ్ (22)ను కృనాల్ పదో ఓవర్లో ఫస్ట్‌బాల్‌కే బోల్తా కొట్టించాడు. సుయాశ్ వికెట్లేమీ తీయకపోయినా పరుగులను కట్టడి చేశాడు. కృనాల్.. 14వ ఓవర్లో నితీశ్‌నూ ఔట్ చేయడంతో రాజస్థాన్ కష్టాల్లో పడింది.

హెట్‌మెయర్ (11)ను హాజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా జురెల్ మాత్రం క్రీజులో నిలిచాడు. చివరి 3 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 40 పరుగులు అవసరమవగా.. భువీ 18వ ఓవర్లో జురెల్ 6, 4, 4 రాబట్టగా శుభమ్ (12) ఓ సిక్సర్ కొట్టడంతో రాజస్థాన్ గెలుపు రేసులోకి వచ్చింది. కానీ హాజిల్‌వుడ్.. 19వ ఓవర్లో ఒకే పరుగిచ్చి జురెల్, ఆర్చర్‌ను ఔట్ చేశాడు. దయాల్ ఆఖరి ఓవర్లో తొలి బంతికే శుభమ్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు విజయం ఖరారైంది.

సొంతగడ్డపై ఆడిన గత మూడు మ్యాచ్‌లతో పోలిస్తే ఈ మ్యాచ్‌లో బెంగళూరు బ్యాటింగ్ మెరుగైంది. దూకుడు మీదున్న ఓపెనింగ్ ద్వయం ఫిల్ సాల్ట్ (26), కోహ్లీ.. ఆరంభం నుంచే రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. తొలి వికెట్‌కు ఈ ఇద్దరూ 6.4 ఓవర్లలోనే 61 పరుగులు జోడించి బెంగళూరుకు శుభారంభం అందించారు. ఆర్చర్ మొదటి ఓవర్‌లో కోహ్లీ బౌండరీతో పరుగుల వేటకు శ్రీకారం చుట్టి అతడే వేసిన మూడో ఓవర్లోనూ ఫైన్‌లెగ్, స్కేర్ లెగ్ దిశగా ఫోర్లు కొట్టాడు.

తుషార్ 5వ ఓవర్లో సాల్ట్ రెండు బౌండరీలు రాబట్టాడు. పవర్ ప్లే తర్వాత బంతినందుకున్న హసరంగ.. తన తొలి ఓవర్‌లోనే సాల్ట్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు తొలి వికెట్ కోల్పోయింది. సాల్ట్ నిష్క్రమించినా అతడి స్థానంలో వచ్చిన పడిక్కల్‌తో కలిసి కోహ్లీ బెంగళూరు ఇన్నింగ్స్‌ను నడిపించాడు. సందీప్ 12వ ఓవర్లో రెండు ఫోర్లతో కోహ్లీ ఈ సీజన్‌లో ఐదో అర్ధ శతకాన్ని నమోదు చేశాడు.

తుషార్ 15వ ఓవర్లో పడిక్కల్ రెండు భారీ సిక్సర్లతో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఇదే ఓవర్లో కోహ్లీ కూడా ఓ సిక్సర్ బాదడంతో బెంగళూరు ఖాతాలో 22 పరుగులు చేరాయి. ఆర్చర్ 16వ ఓవర్లో కోహ్లీ.. నితీశ్‌కు క్యాచ్ ఇవ్వడంతో 95 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సందీప్ ఒకటే ఓవర్లో పడిక్కల్, పటీదార్ (1)ను ఔట్ చేసినా ఆఖర్లో టిమ్ డేవిడ్ (23), జితేశ్ శర్మ (20 నాటౌట్) మెరుపులతో బెంగళూరు స్కోరు 200 పరుగులు దాటింది.

సంక్షిప్త స్కోర్లు

బెంగళూరు: 20 ఓవర్లలో 205/5 (కోహ్లీ 70, పడిక్కల్ 50, సందీప్ 2/45, హసరంగ 1/30)బీ

రాజస్థాన్: 20 ఓవర్లలో 193/9 (జైస్వాల్ 49, జురెల్ 47, హాజిల్‌వుడ్ 4/33, కృనాల్ 2/31)




## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 8 | 6 | 2 | 12 | 1.10 |
| ఢిల్లీ | 8 | 6 | 2 | 12 | 0.65 |
| బెంగళూరు | 8 | 5 | 3 | 10 | 0.47 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 | 0.17 |
| లక్నో | 9 | 5 | 4 | 10 | -0.05 |
| ముంబై | 8 | 4 | 4 | 8 | 0.48 |
| కోల్‌కతా | 8 | 3 | 5 | 6 | 0.21 |
| రాజస్థాన్ | 8 | 2 | 6 | 4 | -0.63 |
| హైదరాబాద్ | 7 | 2 | 5 | 4 | -1.21 |
| చెన్నై | 8 | 2 | 6 | 4 | -1.39 |

నోట్: జ-జట్టు, మ్యా-మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి,

# మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..

దేవస్ధానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్బగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. %ూాఅస్త్రతీఖు ాతీఖుసవంష్ట్ర%: మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..కర్నూలు, అక్టోబర్06బీ శైవ క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన మహానంది ఆలయ కోనేరు పై ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయి ఏ సీజన్ అయినా సరే ఒకే లెవెల్లో కొన్ని వందల దశాబ్దాల నుంచి నీటి ప్రవాహంలో ఏమాత్రం తేడా లేదు నీరు కూడా స్వచ్ఛంగా ఉండటం, కొన్ని వందల ఎకరాలకు నీరు లభిస్తుండటం, నీటి దారులు ఎక్కడి నుంచి వస్తున్నాయో కూడా తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది అందుకే మహానంది కోనేరులో స్నానం ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు

శ్రీ మహానంది క్షేత్రంలో ఎండాకాలం అయిన వాన కాలం అయిన ఏ కాలం అయిన నీటి ప్రవాహం ఒకే విధంగా ఉబ్ వుండటం ఇక్కడ విశేషం.అందుకే ఈ ఆలయానికి తీర్థ క్షేత్రం అని పేరు కలదు. ఈ క్షేత్రంలోని నీరు ఐదుదారలుగా నితగయ ప్రవహిస్తూ ఉంటుందని స్కందపురాణంలో చెప్పినట్లు ప్రదాన అర్చకులు చెబుతున్నారు.క్షేత్రంలోని కోనేరులో స్నానం చేస్తే అహ్లాదంతో పాటు అనారోగ్యాలు కూడా తొలిగి పోతాయని ప్రచారం కూడా స్ధానికంగా పెద్ద ప్రచారం జరుగుతుంది.

దేవస్ధానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్బగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. ఈ నీరు ఎక్కడి నుంచి వస్తొంది ,ఎలా వస్తొంది అనే విషయం ఇప్పటికీ రహస్యంగా ఇక్కడి ప్రాంత ప్రజలు చెప్పుకుంటుంటారు.ఎక్కడి నుంచి ఈ ప్రవాహం మొదలౌతుంది అని తెలుసుకోడాని అనేక మంది అనేక ప్రయత్నాలు చేశారు కాని ఎలాంటి ఆధారాలు ఇప్పటి వరకి లభించలేదు.ఇరవై రెండు సంవత్సరాల క్రితం ప్రముఖ ఛానల్ అయిన నేషనల్ జియోగ్రాఫి ఛానల్ వారు నీటి రహస్యం ఛేధించడానికి ప్రయత్నించి విఫలం అయ్యారని తెలుస్తుంది.

కోనేరులలో ఉండే నీరు ఎంతో స్వచ్ఛంగా ఉండటంతో పాటు నీటిలో ఔషదగుణాలు కూడా ఉన్నాయనేది చరిత్రకారులు చెబుతున్న మాట.నీటిలో నుంచి చూస్తే క్రింద ఉన్న ఇసుక రాళ్ళు స్పష్టంగా కనిపిస్తూండటం ఇక్కడ గమనించ వచ్చు.ఈ నీళ్ళలో భక్తుల అభరణాలు మిస్ అయిన సందర్భాలలో ఆలయ సిబ్బంది కొద్ది నిమిషాల్లో నీటిలో గుర్తించి బాదితులకు ఇచ్చే వారు.

నల్లమల అటవి ప్రకృతి అందాల మధ్య ఎంతో అహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ దేవాలయం సందర్శించడానికి అనేక మంది భక్తులు నిత్యం వస్తూ ఉంటారు.మహానంది క్షేత్రంకు ఎపి తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు నుంచి భక్తులు అనేక మంది నిత్యం వస్తూ ఉంటారు.క్షేత్రంకు రావటానికి నంద్యాల,కర్నూలు నుంచి బస్సు సౌకర్యం ఉండటంతో క్షేత్రంకు భక్తుల రద్దీ పెరుగుతుంది.



# ఇంట్లో ఈ వస్తువులు ఉన్నాయా.? వెంటనే తీసి బయట పడేయండి..







ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో

ఇంట్లో ఉండే వారు మానసిక, శారీరక ఆరోగ్యంపై వాస్తు ప్రభావం చూపుతుందని నమ్మేవారు మనలో చాలా మంది ఉంటార. వాస్తు శాస్త్రంలో ఇలాంటి ఎన్నో విషయాలను ప్రస్తావించారు. అయితే వాస్తు అనేది కేవలం ఇంటి నిర్మాణంలోనే కాకుండా ఇంట్లో ఉండే వస్తువుల విషయంలోనూ ఉంటుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు.ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాంమనలో చాలా మంది ఇంట్లో విరిగిన దేవుని విగ్రహాలను అలాగే ఉంచుతాం. పూజా గది వరకు అయితే తొలగిస్తుండొచ్చు కానీ. హాల్‌లో గోడకు వేసే దేవుడి సీనరీలకు గురించి పెద్దగా పట్టించుకోరు. అవి ఎలాగైనా పట్టించుకోము. అయితే దేవతా రూపాలున్నా ఓ విగ్రహం కానీ, ఫొటోలు చిరిగినా.. విరిగినా వెంటనే తొలగించాలని చెబుతున్నారు. ఇలాంటి వాటిని ఇంట్లో పెట్టుకుంటే ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని చెబుతున్నారు.పాత న్యూస్ పేపర్లు ఇంట్లో ఉండడం సర్వ సాధారణమైన విషయం. అయితే లెక్కకు మించి పేపర్ కుప్పను ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఎప్పటి పత్రికలను అప్పుడు అమ్మేయాలని చెబుతున్నారు. దుమ్ముధూళితో పేరుకుపోయిన న్యూస్ పేపర్స్ ఇంట్లో నెగిటివ్ ఎనర్జీకి కారణమవుతుందని చెబుతున్నారు.చూడ్డానికి వెరైటీగా ఉంటుందని కొందరు ఇంట్లో బ్రహమ్మజెముడు లాంటి ముళ్ల మొక్కను పెంచుకుంటుంటారు. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని, ఇలాంటి మొక్కలు ఇంట్లో ఉంటే వెంటనే తొలగించాలని వాస్తు పండితులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఇంటి లోపల ఇలాంటి మొక్కలు పెంచితే.. జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోక తప్పదని చెబుతున్నారు. ఇక వాస్తు శాస్త్ర ప్రకారం ఇంట్లో విరిగిన తాళాన్ని ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇలా పనిచేయని, విరిపోయిన తాళం ఇంట్లో ఉంటే.. జీవితంలో సమస్యలు, అడ్డంకులు ఏర్పడుతాయని, కెరీర్‌కు ఆటంకం ఏర్పడుతుందని చెబుతున్నారు.

ఇక ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో పనిచేయని గడియారం ఉంచకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆగిపోయిన వాచ్ నిశ్చలతకు చిహ్నంగా పరిగణిస్తారు. కాబట్టి ఇంట్లో ఉన్న ప్రతీ గడియారం కచ్చితంగా నడిచేలా చూసుకోవాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

నోట్: పైన తెలిపిన విషయాలు వాస్తు శాస్త్రాలు, కొందరు వాస్తు నిపుణులు చెప్పిన అభిప్రాయాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలకు సంబంధించి టీవీ9 ఎలాంటి బాధ్యత తీసుకోదని రీడర్స్ గమనించాలి.

# తెలంగాణ దేవుళ్లకు ఐటీ షాక్.. కొమురవెల్లి మల్లన్న సహా పలు ప్రముఖ దేవాలయాలకు నోటీసులు







తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.తెలంగాణ దేవుళ్లకు ఐటీ అధికారులు షాక్ ఇచ్చారు. అదేంటి దేవుళ్లకు ఐటి షాక్ ఏంటని పరేషాన్ అవుతున్నారా.. నిజమే తెలంగాణలో ప్రముఖ దేవులందరికి ఐటి శాఖ నోటీసులు ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో దేవుళ్ళకే ఐటీ నోటీసులు అన్న చర్చ ప్రారంభమైంది. ఆదాయపు పన్ను కట్టాలంటూ ఆలయాలకు ఐటీ నోటీసులు ఇవ్వటంతో సంచలనం గా మారింది. ప్రముఖ దేవస్థానం కొమురవెల్లి మల్లన్నకు రూ.11 కోట్లు కట్టాలంటు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. కొమురెల్లి మల్లన్న దేవాలయానికి కాదు తెలంగాణలో దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ రాజన్న టెంపుల్ తో పాటు చదువుల నిలయమైన బాసర సరస్వతి ఆలయానికి సైతం నోటీసులు పంపింది ఆదాయపన్ను శాఖ.

**దేవాలయా లే టార్గెట్**

తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వేములవాడ రాజన్న, బాసరలోని సరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఇంకా పలు దేవాలయాలకు కూడా నోటీసులు అందాయి.మరోవైపు ఆలయాలకు ఐటీ నోటీసులు అందడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యక్తుల విషయంలో వ్యవహరించినట్టు ఆలయాలపై కఠిన వైఖరిని అవలంభించడం సమంజసం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# కుజ దోష నివారణకు మంగళవారం ఉపవాస దీక్ష, పూజ విధానం ఏమిటంటే?



ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.మంగళవారం హనుమంతుడికి అంకితం చేయబడింది. ఈ రోజున ఉపవాసం, పూజలు చేయడం ద్వారావ్ బజరంగబలి ఆశీర్వాదం పొందవచ్చు అని భక్తుల నమ్మకం. ప్రతిరోజూ హనుమంతుడిని పూజించినప్పటికీ, మంగళవారం రోజున చేసే హనుమంతుని ఆరాధనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. శనిదోషం ఉన్నవారు మంగళవారం ఉపవాసం ఉంటే శనిదోషం తొలగిపోతుందని విశ్వాసం.

**మంగళవారం ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాలు**

ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. హనుమంతుడిని సంకట మోచనుడు అని పిలుస్తారు. అందుకే మంగళవారం హనుమంతుడిని పూజించి ఉపవాసాన్ని పాటించడం ద్వారా అన్ని రకాల కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం.

**ఉపవాస దీక్ష ఎలా చేపట్టాలంటే**

ఏ నెలలోనైనా శుక్ల పక్షంలోని మొదటి మంగళవారం నుండి మంగళవారం ఉపవాస దీక్ష ప్రారంభించవచ్చు, 21 రోజుల పాటు ఉపవాసం చేయడం అత్యంత ఫలవంతం. 21 రోజుల పాటు ఉపవాసం ఉండటం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. మంగళవారం రోజున హనుమాన్ చాలీసా పఠించడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాదు మంగళవారం నాడు బజరంగ బాన్, సుందర కాండను పఠించడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.

**మంగళవారం పూజ విధానం ఏమిటి?**

మంగళవారం రోజున బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించి ఉపవాస దీక్ష మొదలు పెట్టండి. ఇంటి ఈశాన్య మూలలో ఒక పీఠాన్ని ఎర్రటి వస్త్రాన్ని పరచి, హనుమంతుడి చిత్రాన్ని ఉంచాలి. హనుమంతునితో పాటు సీతారాములను పూజించడం ద్వారా ఎవరైనా ఉపవాస ఫలితాలు త్వరగా పొందుతారు. నైవేద్యంలో భాగంగా బూందీ లడ్డూలను నైవేద్యంగా సమర్పించాలి. నైవేద్యం పెట్టె ఆహారంలో తులసి ఆకులను వేయడం అత్యంత ఫలవంతం.

బజరంగ బలికి తులసి ఆకులంటే చాలా ఇష్టమని విశ్వాసం. పూజ సమయంలో సింధూరాన్ని సమర్పించండి. అంతేకాదు పూజలో బజరంగ బలికి ఎర్రటి పువ్వులు సమర్పించండి. పూజ సమయంలో హనుమాన్ చాలీసా తప్పకుండా చదవండి. పూజ చేసి, ఆరతి ఇచ్చి అనంతరం అందరికీ ప్రసాదం పంచిపెట్టండి. సాయంత్రం కూడా మరోసారి బజరంగబలిని పూజించి, ఆరతి ఇచ్చి తర్వాత సాయంత్రం స్వీట్ తో కూడిన భోజనం చేయవచ్చు.

మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

గమనిక: పైన పేర్కొన్న అంశాలను మత గ్రంథాల ఆధారంగా ప్రజల సాధారణ ఆసక్తులను దృష్టిలో ఉంచుకుని ఇవ్వడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించడం లేదు.

# నిమ్మ పూత దశలో పాటించవలసిన మెళకువలు.!





భారతదేశంలో పండ్ల తోటల సాగులో మామిడి, అరటి తరువాత నిమ్మజాతి పంటలు మూడవ స్థానంలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మ తోటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్నాయి. ఈ తోటల్లో మొక్కలకు నీటిని ఎప్పుడు పడితే అప్పుడు అందించడం వల్ల సరైన సమయంలో చెట్లు పూతకు రావడం లేదు అంతేకాకుండా పూతదశలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పండ్లు సరైన రంగు లేకుండా పక్వానికి రాకుండా అవుతుంది.

కాబట్టి రైతులు అధిక దిగుబడిని సాధించడానికి పూత దశలో కొన్ని ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలి.

సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతను అందిస్తాయి. కానీ అల చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్ లో మాత్రమే అధిక దిగుబడులను పొందుట కొరకు మొక్కలో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం వుంది. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మజాతి మొక్కలు మూడు కాలాల్లో పూతకు వస్తాయి. జనవరి – ఫిబ్రవరి (అంబె బహార్ ) జూన్ (మ్రిగ్ బహార్) మరియు అక్టోబర్ (హస్త బహార్) లో పూతకు వస్తాయి. పూత బాగా రావడానికి బహార్ ట్రీట్ మెంట్ రైతులకు ఉపయోగపడుతుంది. కావున జనవరి– ఫిబ్రవరి లో ఎక్కువ పూత కోసం నవంబర్– డిసెంబర్ మాసంలో మొక్కలను నీటి ఎద్దడికి గురి చేయాలి. ఇందుకుగాను నీటి తడులను తగ్గించి డిసెంబర్ మాసంలో పూర్తిగా నీటిని ఆపివేయటం వలన ఆకులు రాలిపోయి పెరుగుదల నియంత్రిస్తుంది. దీని వల్ల చెట్టు నిద్రావస్థలోకి వెళ్లి ఆ తర్వాత అనుకూల పరిస్థితులు వచ్చినపుడు ఎన్నుకున్న సీజన్ బట్టి పిందెలు వస్తుంటాయి. ఆ తరువాత డిసెంబర్ చివరిలో పాదులు చేసి, మట్టి 10 సెం.మీ లోతులో గుల్ల చేసి, 30 కిలోల పశువుల ఎరువు, 500 గ్రా 20:20:0:13, 500 గ్రా యూరియా, 400 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను అందించి నీరు కట్టిన యెడల పూత బాగా వస్తుంది. వేసవిలో అధిక దిగుబడులను పొందడానికి జూన్ లో 50 పి.పి.యం జిబ్బరెల్లిక్ ఆమ్లాన్ని సెప్టెంబర్ లో 1000 పి.పి.యం సైకోసెల్ ద్రావణాన్ని ఆ తర్వాత అక్టోబర్ మాసంలో పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని (10 గ్రా/లీ) పిచికారి చేయాలి.

ఇగురు వచ్చిన 10 –15 రోజులకు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని జింక్ సల్ఫేట్ 5 గ్రా. మాంగనీస్2 గ్రా, మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రా, ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రా, కాపర్ సల్ఫేట్ 3 గ్రా. బోరాక్స్ 1 గ్రా, యూరియా 10 గ్రా, చొప్పున లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ఇలా చేయడం వలన పల్లాకు వ్యాధిని నివారించవచ్చును.

పిందె బఠాణి సైజులో ఉన్నప్పుడు 1 మి.లీ ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాయ పెరిగే దశలో 2 కిలోల వేపపిండి, 300 గ్రా. యూరియా, 350 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను చెట్టు ఒక్కొంటికి వేసి నీటిని అందించాలి. నిమ్మ కాయ గోలీకాయ పరిమాణంలో ఉన్నప్పుడు మంకు ఆశించకుండా నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లీ . లేదా ప్రొపర్ గైట్ 2 మి.లీ . లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా పూత దశలో తగిన జాగ్రతలు తీసుకోవడం వల్ల రైతులు మంచి దిగుబడిని పొందవచ్చు.

# పెరుగుతున్న గోధుమల ధరలని నియంత్రించడని ప్రభుత్వం కొత్త ప్రయత్నాలు..



మన దేశంలో గోధుమ పంట ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాల కారణంగా పంట దిగుబడి, నాణ్యత తగ్గడంతో ప్రస్తుతం మన దేశంలో గోధుమల ధర పెరుగుతుంది. గత మూడు నెలల క్రితం ధర తక్కువగా ఉండటంతో, ఎక్కువ శాతం రైతులు తాము పండించిన పంటని అమ్మకుండా నిల్వ ఉంచారు. ప్రభుత్వం కూడా రైతులకి సహాయం చేయడానికి నిల్వ పరిమితి 3000 టన్నులకి పెంచారు.

ప్రస్తుతం గోధుమ ధర పెరగడంతో రైతులు తమ పంటని అమ్ముకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ధరల పెరగడాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని తగ్గిస్తుంది. ప్రభుత్వం గోధుమల వ్యాపారులు, రైతుల కోసం గోధుమల నిల్వ పరిమితిని 2000 టన్నుల నుంచి 3000 టన్నుల వరకు ఈ సంవత్సరం జూన్ నెలలో పెంచారు.

కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలు చూసి ప్రభుత్వం మళ్ళీ ఈ నిల్వ పరిమితిని 2000 టన్నులకి తగ్గించింది. దీని వల్ల వ్యాపారాలు, రైతులు, సామాన్యులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం గోధుమలు ఒక క్వింటాల్ ధర 2550 రూపాయలు ఉంది. మన దేశంలో గోధుమ పంట లభ్యత తగ్గడంతో రష్యా దేశం నుంచి దిగుమతి చేస్తున్నారు. గోధుమల నిల్వ సంస్థలు, గోధుమ స్టాక్ వ్యాపారాలు వారి దగ్గర ఉన్న నిల్వ శాతాన్ని ప్రతి రోజు ఈ పోర్టల్ లో నమోదు చేయాలి అని ప్రభుత్వం నిర్మాణం తీసుకుంది. ప్రతి శుక్రవారం ఈ పోర్టల్ సమాచారాన్ని నిత్యావసర వస్తువుల చట్టం తనిఖీ చేసి వ్యాపారుల పై చర్యలు తీసుకుంటారు. వ్యాపారాలు వారి పరిమితి కంటే ఎక్కువ స్టాక్ నిల్వ చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా ఎక్కువ పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు



పనస పండు పరిపక్వం చెందినప్పుడు ప్రజలు దీనిని తింటారు. అయినప్పటికీ పండు యొక్క తీపి గుజ్జును దాని అత్యంత పాడైపోయే స్వభావం వలన ఎక్కువ కాలం నిల్వ ఉంచలేరు. అందువల్ల, ప్రతి సంవత్సరం పండు పండిపోయిన తర్వాత అత్యధిక నష్టం వాటిల్లుతుంది.

ప్రస్తుతం, వివిధ ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి ప్రోటోకాల్‌ను ప్రామాణీకరించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాణం ప్రకారం ఉంటాయి. అందువల్ల వ్యవస్థాపకులు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి చిన్న-స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించవచ్చు.

**పనసతో విలువ ఆధారిత ఉత్పత్తులు :**ద పనస తొనలు, విత్తనాలను ఉపయోగించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయవచ్చును. అందులో ముఖ్యంగా పనస పచ్చడి, పనస అప్పడాలు, పనస చిప్స్, జామ్, స్క్వాష్, గుజ్జు, హల్వా, భజ్జీ,తొనల పొడి, చాక్లెట్స్, పనస తాండ్ర మొదలుగు వస్తువులు తయారు చెసే విధానం గురుంచి తెలుసుకుందాం.

**1. పనస పచ్చడి :**

**కావాల్సిన పదార్థాలు :**

పనస పండు (సగం పక్వానికి వచ్చింది)- 1 కిలో
వెల్లుల్లి – 100 గ్రా.
అల్లం – 100 గ్రా.
పచ్చిమిర్చి – 100 గ్రా.
శనగపిండి / శెనగపిండి – 50 గ్రా.
ఎండుమిర్చి – 2 టేబుల్ స్పూన్లు
ధనియాల పొడి – 1 టీ స్పూను
కరివేపాకు – 2–3 రెబ్బలు
నూనె – 1/2 లీటరు
వెనిగర్ – 200 మి.లీ
ఆవాలు పొడి – 2 టీస్పూన్లు
జీలకర్ర – 1 టేబుల్ స్పూన్
మెంతులు – 1 టేబుల్ స్పూన్
ఉప్పు – రుచికి తగినంత
పంచదార – రుచికి తగినంత.

పూర్తిగా పరిపక్వత చెందని పనస పండును ఎంచుకొని. ఆకుపచ్చని (బాహ్య రిండ్) తొలగించాలి, తర్వాత పనస పండును విత్తనాలతో పాటు పెద్ద ముక్కలుగా కట్ చేసుకోవాలి. పనస ముక్కలను మరుగుతున్న నీటిలో మెత్తబడే వరకు ఉడికించాలి. పనస ముక్కలను వడకట్టి, వాటి పైన ఉప్పు చల్లి,ఒక ప్లేట్ లో ఆరబెట్టి పక్కన పెట్టి చల్లార్చుకోవాలి. బాణలిలో 2–3 టీస్పూన్ల నూనె వేడి చేసి అందులో ఆవాలు, సోంపు, మెంతులు, వేయించాలి. వేయించిన మసాలా దినుసులను చల్లార్చి మెత్తగా పొడి చేసుకోవాలి. వెడల్పాటి బాణిలో నూనె వేడిచేసి పసుపు, కారం, ఇంగువ వేసి వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి పైన గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయాలి. నూనె చల్లారిన తర్వాత, ఎండిన పనస ముక్కలు వేసి, తరువాత వెనిగర్ వేసి బాగా మిక్స్ చేసి శుభ్రమైన డ్రై స్టెరిలైజ్డ్ బాటిల్‌లో భద్రపరుచుకోవాలి.

# కొర్ర సాగు మేల్కైన యాజమాన్య పద్ధతులు.!

చిరుధాన్యపు పంటలలో కొర్ర ప్రధానమైనది మరియు నేటి జీవన శైలిలో పౌష్టికాహారంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వర్షాధార మెట్టసాగుకు అనుకూలమైన పంట. కొర్ర సాగు వల్ల రైతుకు ఆహార, పోషక మరియు ఆదాయ భద్రతతో పాటు పర్యావరణ సంరక్షణ మరియు వినియోగదారునికి ఆరోగ్య భద్రత కూడా సమకూరుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలు కొర్రసాగు చేయడంలో ముందంజలో ఉన్నప్పటికీ సరాసరి సగటు దిగుబడి తక్కువగా ఉంది. కావున స్థానికంగా ఉపయోగిస్తున్న సాధారణ రకాలకు బదులుగా నూతన వంగడా లను మరియు మెట్టసాగులో మంచి మెళకువలు పాటిస్తే కొర్రలో అధిక దిగుబడులను మరియు నిఖర ఆదాయం పొందవచ్చు.



**నేలలు :** తేలిక నుండి మధ్యరకం నేలలు బాగా అనుకూలమైనవి. మురుగు నీటి పారుదల సౌకర్యం గల నల్లరేగడి నేలలు కూడా అనుకూలం.

**నేలల తయారీ :** నేలను 2–3 సార్లు మెత్తగా దుక్కి చేసి చదును చేసుకొని విత్తటానికి నేలను సిద్ధం చేసుకోవాలి.

**విత్తే సమయం :** సాధారణంగా కొర్రను వర్షధారపు పంటగా జూన్, జూలై మాసంలో విత్తుకోవచ్చు. కాని ఖరీఫ్ వర్షాలు ఆలస్యంగా కురిసినప్పుడు కొర్ర ఒక ప్రత్యామ్నాయ పంటగా ఆగష్టు రెండవ పక్షంలో కూడా విత్తుకొని మంచి దిగుబడులు పొందవచ్చు. వేసవి పంటగా అయితే జనవరి మాసంలో విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు :** సరాసరి ఒక ఎకరాకు వరుసల్లో నాటడానికి 2 కిలోల విత్తనము మరియు వెదజల్లుటకు 4–7 కిలోల విత్తనము సరిపోతుంది. విత్తనం చల్లిన తరువాత బల్లతోగాని, చెట్టుకొమ్మతోగాని, నేలను చదును చేయాలి. లేనిచో విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ లేదా మాంకోజెబ్ లేదా 2 గ్రా. ట్రైసైక్లోజోల్‌తో విత్తనశుద్ధి చేసుకొన్నట్లయితే విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంద్రాలు రాకుండా కాపాడుకోవచ్చు మరియు లేత దశలో మొక్కలను తెగులు బారినుండి కాపాడుకోవచ్చు.

**విత్తే పద్ధతి :** వరుసలకు మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరం ఉండేటట్లు సుమారు 2.0 సెం.మీ. లోతులో విత్తనం గొర్రుతో విత్తుకోవాలి. లోతులో పడిన విత్తనం మొలకెత్తకుండా కుళ్ళి చనిపోతుంది. అవసరం మేరకు విత్తిన రెండు వారాల లోపు ఒత్తు మొక్కలను తీసి, లేనిచోట నాటుకోవాలి. ఎకరాకు 2 లక్షల 37 వేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలి.

పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు

**ఎరువులు :** ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఆఖరి దుక్కిలో వేయాలి. అలాగే 16 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలో, 36 కిలోల యూరియాను 25–30 రోజుల తరువాత వేసినచో పంటకు కావలసిన నత్రజని, భాస్వరము అందుతాయి.

**అంతర పంటలు :**

**కొర్ర :కంది/సోయాచిక్కుడు– 5:1, కొర్ర : వేరుశనగ–2:1 నిష్పత్తి.**

**కలుపు నివారణ, అంతర కృషి :** విత్తిన రెండు వారాల లోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 30 రోజుల వరకు పంట పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి లేదా ఐసోప్రోటూరోన్ 400 గ్రాములను 200 లీటరు నీటికి కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల లోపల తడిపై పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం :** కొర్ర వర్షాధారపు పంట అయినప్పటికీ, బెట్ట సమయంలో / వేసవి సాగులో 2–3 తేలికపాటి తడులు ఇవ్వాలి, పంట పిలకలు వేసే దశలో (విత్తిన 30–35 రోజుల తరువాత) గింజ గట్టిపడే దశలో (విత్తిన 55–60 రోజులలో) నీటి తడి ఇచ్చినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చు.

**సస్యరక్షణ :** కాండం తొలుచు పురుగు : ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున నీటి తడి ముందు వేసినచో మంచి ఫలితం ఉంటుంది. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఆర్మీ వార్మ్ :** దీని లద్దె పురుగులు మొక్కలు పెరిగే దశలో ఆకులను, వెన్నులను కొరికి తినివేస్తాయి. దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి. 0.4 గ్రా. లేదా స్పైనోసాడ్ 45% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా సైనిటోరమ్ 11.7% ఎస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తుప్పు తెగులు :** ఈ తెగులు ఒక రకమైన శిలీంద్రం వలన కలుగుతుంది. ఆకుల రెండు వైపులా గోధుమ రంగు కలిగిన చిన్న, చిన్న ఉబ్బెత్తు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు ఆకుతొడిమ మరియు కాండం మీద కూడా ఏర్పడతాయి. ఈ మచ్చలు ఎక్కువైన ఎడల ఆకులు ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రా. మాంకోజెట్ కలిపి పైరు పై తెగులు కనిపించిన వెంటనే పిచికారి చేయాలి.

**అగ్గి తెగులు :** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి, ఇవి ఆకులు అంతటా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. కంకి కాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాడ విరిగి, కంకిలో తాలు గింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేక థైరామ్ (3 గ్రా./ కిలో విత్తనాలకు) కలిపి విత్తనశుద్ధి చేయాలి లీటరు. నీటికి కార్బెండిజమ్ 1 గ్రా. లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా./లీటరు లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**వెర్రికంకి తెగులు :** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంద్రం పెరుగుదల కనిపిస్తుంది. అట్టి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులు గింజల ప్రదేశంలో ఆకుపచ్చని ఆకుల మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 3 గ్రా. థైరామ్ లేదా 3 గ్రా. కాప్టాన్ లేదా 3 గ్రా. మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మెటలాక్సిల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.

**పంట కోత, నూర్పిడి మరియు నిల్వ చేయటం :** పంట కోతకు వచ్చినప్పుడు కంకులలోని గింజ క్రింది భాగమును గమనించినట్లయితే ఒక చిన్న చుక్క కనిపిస్తుంది. మొక్కలలోని అధిక భాగం ఆకులు పసుపు వర్ణంలోకి మారి ఎండిపోయినట్లు కనిపిస్తుంది. కంకులను కోసి వేసిన ఒక వారం తర్వాత ఎండు మొక్కలను లేదా కట్టెను కోసి కుప్ప వేసుకొని పశుగ్రాసంగా వాడుకోవచ్చు. పంట కోసిన తర్వాత కొర్ర కంకులను 4–5 రోజులు ఆరబెట్టి గింజలను కంకుల నుంచి నూర్పిడి చేసే యంత్రం ద్వారా లేదా కర్రలతో కొట్టి గాని లేదా పశువులు/ ట్రాక్టరు నడపడం ద్వారా గాని గింజలను వేరే చేస్తారు. తర్వాత తూర్పార పట్టి గింజలను, పొట్టు, దుమ్ము, మట్టి వంటివి లేకుండా శుభ్రపరచాలి. ఈవిధంగా వచ్చిన ధాన్యం దీర్ఘకాలికంగా (6 నెలలు పైగా) నిల్వ చేసుకోవాలంటే గింజలోని తేమను 13–14 శాతం వచ్చే వరకు ఎండబెట్టిన తర్వాత గోనె సంచులలో నిల్వ చేసుకోవాలి.

# వర్షాభావ పరిస్థితుల్లో వివిధ పంటల్లో చేపట్టవలసిన మేల్కైన యాజమాన్య పద్ధతులు.!



తెలంగాణలో ఆగస్టులో దాదాపుగా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతంలో 50 శాతం పైగా లోటు వర్షపాతం నమోదయ్యింది. కావున ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బెట్ట, పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడడం వల్ల వివిధ పంటల్లో చీడ పీడలు మరియు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది అదే విధంగా పూత, కాత దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న మరియు శాఖీయ పెరుగుదశలో ఉన్న ఇతర వ్యవసాయ పంటల దిగుబడులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు కొన్ని మెళకువలు పాటించాలి.

**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** మంచి దిగుబడులు రావడానికి పూత మరియు కాత దశలు కీలకం కావున పూత దశలో ఉన్న ప్రత్తి మరియు మొక్కజొన్నపంటలకి నీటి వసతి ఉన్న రైతులు నీటిని పొదుపుగా వాడుకుంటూ బిందు సేద్య పద్ధతిలోగాని, తుంపర సేద్య పద్ధతిలోగాని నీటి తడులు ఇవ్వాలి.. సాధారణ పద్ధతిలో కాలువల ద్వారా నీటి తడులు ఇచ్చే రైతులు చాలు విడిచి చాళ్ళలో నీటి తడులు ఇచ్చినట్లయితే కొంతవరకు నీటిని పొదుపు చేయడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటకి నీటి తడులు ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది.. మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని తట్టుకోదు కావున నీటి వసతి లేని రైతులు పంట దెబ్బతినకుండా పంటపై పైపాటుగా లీటరు నీటికి 10.0 శాతం డైఅమ్మోనియం ఫాస్ఫేట్‌ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో ముఖ్యంగా పత్తి పంటలో రసంపీల్చు పురుగులైన తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఉధృతిని బట్టి లీటరు నీటికి 0.2 శాతం ఎసిటామిప్రిడ్ లేదా 2.0 శాతం పిప్రోనిల్ లేదా 0.3 శాతం ఫ్లోనికామైడ్ వంటి మందులని మార్చి, మార్చి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో కాత దశలో ఉన్న పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించడం వల్ల గుడ్డి పూలు ఏర్పడడం, కాయను ఆశిస్తే పత్తి నాణ్యత తగ్గే అవకాశం ఉంది కావున రైతులు పురుగు నష్ట పరిమితి దాటిన వెంటనే 5% వేప గింజల కాషాయం లేదా లీటరు నీటికి 5.0 శాతం వేపనూనెను (1500 పిపియం) పిచికారి చేయాలి. తరువాత పైపాటుగా లీటరు నీటికి 2.0 శాతం క్వినాల్ ఫాస్ లేదా 2.0 శాతం ప్రొఫెనోపాస్ లేదా 1.5 శాతం థయోడికార్బ్ లేదా 0.4 శాతం ఇమామెక్టిన్ బెంజోయెట్ మందుని పిచికారి చేయాలి.. బెట్ట వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో పచ్చదోమ మరియు ఆకుముడుత ఆశించే అవకాశం ఉంది కావున పచ్చదోమ నివారణకి లీటరు నీటికి 0.4 శాతం డైఫ్యూరాన్ లేదా 1.6 శాతం బ్యూప్రోజిన్ మందును మరియు ఆకుముడుత నివారణకి లీటరు నీటికి 2.0 శాతం కార్టాప్ హైడ్రాక్లోరైడ్ మందుని పిచికారి చేయాలి..

సత్యమేవ జయతే



# భూమి పూర్తి గుండ్రంగా లేదు- మదర్ ఎర్త్ గురించి 10 ఆసక్తికర విషయాలు







ఇంటర్నేషనల్ ఎర్త్ డేను ఏటా ఏప్రిల్ 22న నిర్వహిస్తారు. 1970లో ఇదే తేదీన అమెరికాలోని భిన్న నగరాల్లో దాదాపు 2 కోట్ల మంది పర్యావరణానికి జరుగుతున్న హానిపై వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు.ఆ ఘటనలను గుర్తుచేయడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చేందుకు ఈ తేదీని ఎర్త్ డేగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.ఎర్త్ డే సందర్భంగా భూమి గురించి కొన్ని ఆసక్తికర అంశాలను తెలుసుకుందాం.

1. భూమి సంపూర్ణ గోళం కాదు

భూమిని మ్యాప్‌లలో సంపూర్ణ గోళాకారంలో చూపిస్తారు. కానీ, అది నిజంకాదు. ధ్రువాల దగ్గర భూమి కాస్త సమతలంగా ఉంటుంది. కాబట్టి దీన్ని కాస్త సమతలంగా కనిపించే గోళంగా చెప్పుకోవచ్చు.

ఇతర గ్రహాల తరహాలోనే సూర్యుడి చుట్టూ కక్ష్యలో తిరగడం వల్ల భూమిపై కూడా గురుత్వాకర్షణ శక్తి, అపకేంద్ర బలం (సెంట్రీఫ్యూగల్ ఫోర్స్) గట్టిగా పనిచేస్తాయి. దీని వల్ల ధ్రువాలు కాస్త సమతలంగా ఉండటంతోపాటు భూమధ్య రేఖ వద్ద వ్యాసం ఎక్కువగా ఉంటుంది.మొత్తంగా చూసుకుంటే ధ్రువాల దగ్గర కంటే భూమధ్య రేఖ వద్ద ఈ వ్యాసం 43 కి.మీ.ల ఎక్కువగా ఉంటుంది.

2. భూమిపై 70 శాతం ఉండేది నీరే..భూమిపై నీరు ఘన , ద్రవ, వాయు రూపాల్లో ఉంటుంది.

భూమిపై దాదాపు నాలుగింట మూడొంతులు ఉండేది నీరే. హిమానీనదాలు (గ్లేసియర్లు),చిత్తడినేలలు, సరస్సులు, నదులు, సముద్రాలు, మహా సముద్రాల రూపంలో ఈ నీరు ఉంటుంది.ఈ మొత్తం నీటిలో 97 శాతం సముద్రాల్లో ఉప్పునీటి రూపంలో ఉంటుంది.భూమి వాతావరణం, అంతరిక్షాల మధ్య రేఖను కర్మన్ రేఖగా పిలుస్తారు. సముద్ర తలం నుంచి వంద కి.మీ. ఎత్తులో ఇది మొదలవుతుంది.సముద్ర తలం నుంచి 11 కి.మీ. ఎత్తులోనే భూమి వాతావరణంలో 75 శాతం ద్రవ్యరాశి (మాస్) ఉంటుంది.

4. భూమి లోపల ఇనుప గోళం

సౌర కుటుంబంలో ఐదో అతిపెద్ద గ్రహం భూమి. అత్యధిక సాంద్రత గల గ్రహం కూడా ఇదే.భూమి మధ్యలో ఒక ఇనుప గోళం ఉన్నట్లుగా భావిస్తున్నారు. దీని వ్యాసార్థ్యం దాదాపు 1,200 కి.మీ..

దీనిలో ఎక్కువ శాతం ఉక్కు ఉంటుంది. కొన్ని అంచనాల ప్రకారం ఇనుము 85 శాతం, నికెల్ 10 శాతం వరకూ ఉంటాయని శాస్త్రవేత్తలు తేల్చారు.మన విశ్వంలో జీవం ఉన్నట్లు నిర్ధరించగలిగిన ఏకైక గ్రహం భూమి. ప్రస్తుతం దాదాపు 12 లక్షల జంతువులను పరిశోధకులు గుర్తించారు. అయితే, మొత్తం జంతు జాలంలో ఇవి చాలా తక్కువ శాతమని భావిస్తున్నారు.అయితే, 2011లో మొత్తంగా మన జీవావరణంలో 87 లక్షల జీవులు ఉండొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేశారు.సుమారు 450 కోట్ల ఏళ్ల కిందట భూమి ఏర్పడింది. భూమి భౌగోళిక స్వరూపం, కక్ష్య వల్ల ఇక్కడ కొన్ని లక్షల ఏళ్ల నుంచి జీవుల మనుగడకు వీలైన పరిస్థితులు ఏర్పడ్డాయి.

6. గురుత్వాకర్షణ శక్తి అన్నిచోట్లా ఒకేలా లేదు

భూమి సంపూర్ణ గోళాకారంలో లేకపోవడంతోపాటు ద్రవ్యరాశి కూడా అన్నిచోట్లా ఒకేలా లేదు. దీంతో





గురుత్వాకర్షణ క్షేత్రంలోనూ మనకు హెచ్చుతగ్గులు కనిపిస్తాయి.ఉదాహరణకు మనం భూమధ్య రేఖ నుంచి ధ్రువాల వైపుగా వెళ్తున్నప్పుడు గురుత్వాకర్షణ శక్తి పెరుగుతుంది. అయితే, ఈ హెచ్చుతగ్గులను మనుషులు నేరుగా గుర్తించడం కొంచెం కష్టం.భూమిపై చాలా భిన్నమైన వాతావరణాలు మనకు కనిపిస్తాయి. ఒక్కో ప్రాంతం భౌగోళిక స్వరూపం ఒక్కోలా ఉండటం, వాతావరణం కూడా భిన్నంగా ఉండటంతో ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం ప్రత్యేకంగా కనిపిస్తుంది.భూమిపై అత్యంత వేడిగా ఉండే ప్రాంతం ఏదని అడిగితే, చాలా సమాధానాలు వస్తాయి. అయితే, అమెరికాలోని డెత్ వ్యాలీలో 1913 జులై 10న గరిష్ఠంగా 56.7 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలను పరిశోధకులు గుర్తించారు.మైనస్ ఉష్ణోగ్రతల విషయంలో కనిష్ఠం అంటార్కిటికాలో నమోదైంది. 1983 జులై 13న వోస్టోక్‌లో -89.2 డిగ్రీల సెంటీగ్రేడ్‌ను పరిశోధకులు గుర్తించారు.

8. భూమిపై జీవమున్న అతిపెద్ద నిర్మాణం

ఆస్ట్రేలియా తీరంలోని "ద గ్రేట్ బారియర్ రీఫ్"ను జీవులతో ఏర్పడిన అతిపెద్ద నిర్మాణంగా శాస్త్రవేత్తలు గుర్తించారు. దీన్ని అంతరిక్షం నుంచి కూడా చూడొచ్చు.2000 కి.మీ. విస్తీర్ణంలో కనిపించే ఈ పగడపు దిబ్బల్లో వేలకొద్దీ సముద్ర జీవుల జాతులు కనిపిస్తాయి.1981లో దీన్ని ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.భూమిపై పర్వతాలు ఏర్పడటం, భూకంపాలు, అగ్నిపర్వతాల విస్ఫోటానికి ఈ ఫలకాల కదలికలే కారణం.భూమి ఉష్ణోగ్రతల నియంత్రణలోనూ ఈ ఫలకాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. కార్బన్ డైఆక్సైడ్ లాంటి గ్రీన్‌హౌస్ వాయువులను రీసైకిల్ చేయడం, సముద్ర గర్భంలో కొత్తగా పైపొరలు ఏర్పడటంలోనూ ఇవి కీలకంగా పనిచేస్తాయి.

10. భూమికి రక్షణ కవచముంది

సూర్యుడి నుంచి వచ్చే ఆవేశపూరిత రేణువుల నుంచి భూమి అయస్కాంత క్షేత్రం రక్షణ కవచంలా పనిచేస్తుంది.భూమి కేంద్రం నుంచి మొదలయ్యే ఈ క్షేత్రం సూర్యుడి నుంచి వచ్చే సోలార్ విండ్స్ (సౌర పవనాల) నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది.మరోవైపు కొన్ని జంతువులకు కూడా దారి వెతుక్కునేందుకు ఇది సాయం చేస్తుంది. మనుషులు కూడా కొందరు కాంపాస్‌ను ఉపయోగించి అయస్కాంత క్షేత్రంతో దారిని కనిపెడుతుంటారు.

## సరిహద్దు అవతల నుంచే హ్యాండ్లర్ కు శిక్షణ.. యాప్ ద్వారా పర్యాటకుల దగ్గరకు చేరుకున్న ఉగ్రవాదులు



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు పక్కా ప్లాన్ తోనే జరిపారు. ఇక్కడ పర్యాటకుల మీద దాడి చేసేందుకు ఉగ్రవాదులు ప్రత్యేక సన్నాహాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ సైన్యం, నిఘా సంస్థ ఐఎస్ఐ సహాయంతోనే ఉగ్రవాదులు ఈ దాడులను విజయవంతంగా నిర్వహించారని చెబుతున్నారు. ఈ ఉగ్రవాదులకు దాడి కోసం సరిహద్దు అవతల నుంచి సరైన శిక్షణ ఇవ్వబడింది.%జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత.. దర్యాప్తు సంస్థలు దర్యాప్తుని వేగవంతం చేశారు. దాడి చేసిన ఉగ్రవాదులను చేరుకోవడానికి తమ దర్యాప్తును ప్రారంభించాయి. ఈ దర్యాప్తులో దాడికి సంబంధించి కొత్త విషయాలు నిరంతరం వెల్లడవుతున్నాయి. ఈ ఉగ్రవాదుల వద్ద ఒక ప్రత్యేక మొబైల్ యాప్ ఉందని.. దీని సహాయంతో వారు పహల్గామ్ దట్టమైన అడవుల నుంచి బైసరన్ ప్రాంతానికి చేరుకోగలిగారని వర్గాల నుంచి సమాచారం అందింది. పర్యాటకులను మతం గురించి అడిగిన తర్వాత ఉగ్రవాదులు అక్కడిక్కడే కాల్పులు జరిపి చంపేశారు. ఈ నరమేథంలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు.ఇంటెలిజెన్స్ భద్రతా సంస్థకు సంబంధించిన వర్గాల సమాచారం ప్రకారం.. ఉగ్రవాదులు పహల్గామ్ దట్టమైన అడవులలోని పర్యాటక ప్రదేశానికి చేరుకోవడానికి ఆల్పైన్ క్వెస్ట్ అప్లికేషన్‌ను ఉపయోగించారు. గతంలో కూడా.. జమ్మూ అడవుల్లో భారత జవాన్లపై దాడులు చేయడానికి ఉగ్రవాదులు ఈ యాప్‌ను ఉపయోగించారు.ఈ యాప్‌ను పహల్గామ్ అడవులలో ఉపయోగించారు.భద్రతా సంస్థల అప్రమత్తత కారణంగా యాప్‌ను కూడా ట్రాక్ చేశారు. దీంతో ఉగ్రవాదులు తమ దారిని మార్చి పహల్గామ్ అడవులలో దీనిని ఉపయోగించారు. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఈ గుప్తీకరించిన అప్లికేషన్ ద్వారా.. ఉగ్రవాదులు పర్యాటకులు భారీగా ఉన్న పర్యాటక ప్రదేశానికి చేరుకోగలిగారు.ఉగ్రవాద దాడి తర్వాత కేసును దర్యాప్తు చేస్తున్న దర్యాప్తు సంస్థల ప్రకారం.. భారత నిఘా సంస్థ ట్రాక్ చేయకుండా ఉండటానికి పాకిస్తాన్ సైన్యం వారికి సహాయం చేసింది. ఈ మొబైల్ యాప్‌ను పాకిస్తాన్ సైన్యం మద్దతుతో అభివృద్ధి చేశినట్లు తెలుస్తుంది.ఇది మాత్రమే కాదు.. మొబైల్ యాప్ తయారు చేసిన తర్వాత.. దాని ఉపయోగం గురించి ఉగ్రవాదులకు సరైన శిక్షణ కూడా ఇవ్వబడింది. సరిహద్దు అవతల ఉన్న యాప్ నిర్వాహకులు ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలో ఉగ్రవాదులకు వృత్తిపరమైన శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులందరికీ ఈ యాప్‌ను ఆపరేట్ చేయడానికి శిక్షణ కూడా ఇవ్వబడింది.పహల్గామ్ దాడి లష్కరే తోయిబా, జైషే మహ్మద్ సంయుక్త కుట్ర అని నిఘా సంస్థలకు ఇప్పటికే సమాచారం అందింది. పాకిస్తాన్ సైన్యం, నిఘా సంస్థ %×ూ×% ఆదేశాల మేరకు ఈ ఉగ్రవాద సంస్థలు చిన్న 'హిట్ స్క్వాడ్'లను ఉపయోగించి ఉగ్రవాద దాడులు చేస్తున్నాయి.ఉగ్రవాదులు పహల్గామ్ దాడి వెనుక ప్రధాన ఉద్దేశ్యం అమర్‌నాథ్ యాత్రకు ముందు యాత్రికులు, పర్యాటకులలో భయాందోళనలు సృష్టించడం. ఈ దాడి వెనుక లష్కరే ఫ్రంట్ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉందని నమ్ముతారు.

## ఇద్దరు స్థానికులే! బాడీ, గన్ కెమెరాలతో మారణకాండ



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లోని బైసరన్ లోయ పచ్చిక మైదానంలో పర్యాటకులపై ఉగ్రమూక మంగళవారం (ఏప్రిల్ 22) మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. నిందితుల్లో ముగ్గురు పాకిస్తాన్‌కు చెందినవారిగా భద్రతా దళం అనుమానిస్తుంది. ప్రత్యక్ష సాక్షుల కథనాలు, నిఘా నివేదికల ప్రకారం..మొత్తం ఏడుగురు ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది. దాడి చేసిన వారిలో ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. విదేశీ ఉగ్రవాదులు మాట్లాడిన ఉర్దూ పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలకు చెందింది. వారితో ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు భద్రతా సంస్థకు చెందిన ఓ అధికారి తెలిపారు. అధికారులు బుధవారం ముగ్గురు ఉగ్రవాదుల స్కెచ్‌లను విడుదల చేశారు. వారి గురించిన సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున రివార్డు కూడా ప్రకటించారు. నిందితుల్లో గతేడాది కాన్వాయ్‌పై జరిగిన దాడిలోనూ ఓ అనుమానితుడి హస్తం ఉన్నట్లు ఉన్నత వర్గాలు భావిస్తున్నాయి. మిగతా ఇద్దరు కుల్గాంలోని బిజ్‌బెహారా, థోకెర్‌పోరాకు చెందినవారని భావిస్తున్నారు.వీరు 2017లో పాకిస్తాన్‌కు వెళ్లి గత ఏడాదే తిరిగి జమ్మూకి వచ్చారు. వారు పాకిస్తాన్‌లో శిక్షణ పొందారని సమాచారం. ఆ ఇద్దరు ఉగ్రసంస్థ జైష్-ఎ-మొహమ్మద్‌తో సంబంధం కలిగి ఉన్నారు. ఈ దాడి అమలు చేయడానికి లష్కరే-ఎ-తోయిబా, జైష్‌తో పొత్తు పెట్టుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు కేంద్ర నిఘా సంస్థ వెల్లడించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా అనేక ఉగ్రవాద దాడుల్లో భాగస్వామిగా ఉన్న లష్కరే అగ్ర కమాండర్ సైఫుల్లా కసూరి అలియాస్ సైఫుల్లా ఖలీద్ ప్రమేయంపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. అతను 26/11 ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌కు సన్నిహితుడు. దాడి అనంతరం ఉగ్రవాదులంతా పిర్ పంజాల్ శ్రేణిలోని ఎత్తైన ప్రాంతాలకు పారిపోయారు. సైన్యం, కేంద్ర పారామిలిటరీ దళాలతోపాటు జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు.దాడి చేసిన వారు బాడీ కెమెరాలను చిత్రీకరించి ఉంటారని పోలీసులు తిలిపారు. గత మూడేళ్లలో జమ్మూలో జరిగిన అన్ని దాడుల్లోనూ బాడీ, గన్-మౌంటెడ్ కెమెరాల ద్వారా వీడియోలను చిత్రీకరించారు. ఈ వీడియోలను ప్రచార ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఫుటేజీని ఉపయోగించి %బాజు% ప్రచార సామగ్రిని విడుదల చేస్తున్నారు. దాడి చేసిన వ్యక్తులు కాశ్మీర్‌లోకి ఎలా ప్రవేశించారో, వారు ఎంతకాలంగా లోయలో ఉంటున్నారో ఇప్పటికీ తెలియరాలేదు. సరిహద్దుల్లో ఉన్న దుర్భర పరిస్థితులను ఆధారంగా చేసుకుని ముష్కరులు దేశంలోకి ప్రవేశించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. కానీ ఇందుకు సంబంధించి ఖచ్చిత ఆధారలు లభించలేదు. ఏజెన్సీలు వివరాలను ధృవీకరించేపనిలో పడ్డాయి. బుధవారం ఘటనా స్థలానికి %చీ×ూ% అధికారుల బృందం చేరుకుంది. దర్యాప్తును స్థానిక పోలీసుల నుంచి ఏజెన్సీ స్వీకరించే అవకాశం ఉంది. స్థానిక పోలీసులు సహాయం అందించాలని, సాక్షులందరి వాంగ్మూలాలను పరిశీలించాలని ఓ అధికారి తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దాడి జరిగిన బైసారన్ మైదానాన్ని సందర్శించారు. శ్రీనగర్‌లో పోలీసులు, ఇంటెలిజెన్స్ బ్యూరో, సైన్యంలోని ఉన్నతాధికారులతో భద్రతా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. దాడి బాధితులను కూడా ఆయన కలిశారు. బాధితుల్లో ఎక్కువ మందిని తల, ఛాతీపై కాల్పులు జరిపారు. 12 మంది బాధితుల తలలకు బుల్లెట్ గాయాలున్నాయి. వీటిని 'కోల్డ్ బ్లడెడ్ హత్యలు' అని అంటారని ఓ అధికారి తెలిపారు. అడవి నుంచి వచ్చి.. మారణహోమం ముగిసిన తర్వాత తిరిగి అడవిలోకి వెళ్లారు. దాడి సమీపంలో నంబర్ ప్లేట్ లేని బైక్ కనిపించింది. కానీ ఉగ్రవాదులు పారిపోయే సమయంలో దీనిని ఉపయోగించలేదని దర్యాప్తు అధికారులు తెలిపారు.దాడి జరిగిన ప్రాంతంలో పర్యాటకుల సౌకర్యం కోసం టెంట్లు, ప్లాస్టిక్ కుర్చీలు ఉంటాయి. కొంతమంది స్థానిక విక్రేతలు తిను బండారాలు అమ్ముతుంటారు. ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యంలేనందున పర్యాటకులు కాలనడకన లేదంటే గుర్రంపై పహల్గామ్ మార్కెట్ నుంచి 5-6 కి.మీ దూరం ప్రయాణిస్తుంటారు. ఇక్కడికి నిత్యం వేలాడి మంది పర్యాటకులు వస్తుంటారు. ఇది హపట్నార్‌ను మరోవైపు చందన్‌వారీకి అనుసంధానించే దట్టమైన అటవీ ప్రాంతం కూడా. ఈ అడవులనే ఉగ్రవాదులు ఆసరాగా చేసుకుని దాడికి తెగబడ్డారు. ఇలాంటి రద్దీ టూరిస్ట్ ప్లేస్‌లో భద్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదనే విమర్శలు వస్తున్నాయి. నిజానికి, ఉగ్రవాదుల కదలికలు పసిగట్టడం అంత తేలికకాదు. ఈ ఉగ్రవాదులు చిన్న చిన్న సమూహాలుగా పనిచేస్తుంటారు. మైనస్ 10 డిగ్రీల సెల్సియస్ వద్ద కూడా అడవుల నుంచి వారు బయటకు రారు. ఎటువంటి గాడ్జెట్‌లను ఉపయోగించరు. అందుకే సాంకేతిక ద్వారా నిఘాను సేకరించే అవకాశం లేదు.అంతేకాకుండా వారు స్థిరంగా ఓ చోట ఉండరు. తమ స్థావరాలను ఎప్పటికప్పుడు మారుస్తూనే ఉంటారు. ఉదాహరణకు.. సోనార్గ్ శిఖరాలపై ఉగ్రవాదుల గుంపు ఉన్నట్లు సమాచారం అందితే అధికారులు స్పందించేలోపు ఉగ్రమూక వేరే ప్రాంతానికి తరలివెళ్లిపోతారు. ఇదంతా చేసేందుకు వారికి అడవులే ఆధారం. దాడి చేసిన వారు ఇటీవలే చొరబడినట్లు కనిపిస్తోందని మరో పోలీసు అధికారి తెలిపారు. బైసారన్ పర్వతాలు, దట్టమైన అడవులు ఉగ్రవాదులకు సహజ ఆశ్రయం కల్పిస్తుందని అన్నారు. అడవుల గుండా కోకర్నాగ్, కిష్త్వార్ వైపు గానీ లేదంటే బాలతాల్, సోనామార్గ్ వైపుగానీ వెళ్లే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాల స్థలాకృతి చూస్తే.. కిష్త్వార్ పర్వతాలు, దట్టమైన అడవుల ద్వారా జమ్మూలోని కథువాకు అనుసంధానించబడిన దోడా వరకు ఉన్నాయి. ఇటీవల కాలంలో కథువా ద్వారా చొరబాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.